సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం
20 నవంబరు 2016

పంచారామ క్షేత్రాలు





Sri Someswara Janardhana Swamy Temple




Shri Bhimeswara Swamy temple



Sri Amaralingeswara Swamy Temple



Ksheera Ramalingeswara Swamy Temple



Sri Kumara Bhimeshwara Swamy Temple

చైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు
చైర్మన్, సూర్య తెలుగు దిన పత్రిక

ప్ర: నల్లధనంపై యుద్ధం ప్రకటించిన నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ.500, రూ.1,000 నోట్లను రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయంతో దేశంలో పెనుమార్పులకు బీజం పడినట్లేనా? ఈ నిర్ణయంతో నల్లధనాన్ని ఒక్కసారిగా కట్టడి చేసినట్లవుతుందా?. దేశంలో ఇంతవరకు సమాంతరంగా చలామణిలో ఉన్న చీకటి ఆర్థిక వ్యవస్థను కూకటివేళ్లతో పెకలించినట్లేనా? దేశ ఆర్థిక వ్యవస్థకు ఇది ఎంతవరకూ మేలు చేయనుంది?

-వీణెం గణేష్, హైదరాబాద్

జ: దేశంలో అధికారిక ఆర్థిక వ్యవస్థకు సమానమైనంత సొమ్ము అనధికారికంగా చెలామణిలో ఉందనేది ఆర్థిక నిపుణులు ఎప్పటినుంచో చెబుతూనే ఉన్నారు. రియల్, జ్యుయలరీ, సినిమారంగం తదితర వ్యాపార రంగాల్లో పెద్దఎత్తున నగదు చెలామణి అవుతోందని, దీన్ని అరికట్టటానికి వెయ్యి, ఐదొందల నోట్లు రద్దు చేయటమే మార్గమనే అభిప్రాయం చాలాకాలంగా ఉంది. దీనికితోడు రాజకీయ అవినీతిని అరికట్టటానికి, నకిలీ నోట్ల చెలామణిని అదుపు చేయటానికి తాజా నిర్ణయం ఎంతగానో ఉపకరించనుంది. అంతేగాక అనధికారిక లావాదేవీల స్థానంలో అధికారిక లావాదేవీలు గణనీయంగా పెరుగుతాయి. తద్వారా పారదర్శకత అధికం అవుతుంది. ఇక ప్రభుత్వ ఆదాయాలు గణనీయంగా పెరుగుతాయి. అధికారిక లావాదేవీలు పెరిగిన పక్షంలో ప్రభుత్వానికి పన్ను ఆదాయాలు అధికంగా లభిస్తాయి. దానివల్ల మున్ముందు అభివృద్ధి కార్యకలాపాలకు అధికంగా నిధులు కేటాయించేస్థితికి ప్రభుత్వం వస్తుంది. లోటు తగ్గుముఖంగా పట్టేందుకు, ద్రవ్యోల్బణం కూడా దిగివచ్చేందుకు ఈ నిర్ణయం వీలుకల్పిస్తుందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇప్పటి వరకూ నల్లధనం చెలామణికి వీలుకల్పిస్తున్నాయని భావిస్తున్న రియల్ ఎస్టేట్, ఆభరణాల వ్యాపారంలోనూ ఇకపై పారదర్శకత పెరుగుతుంది. తద్వారా ఆయా రంగాల్లో నల్లధనం తగ్గుముఖం పట్టినట్లు అవుతుంది. చిన్న చిన్న మొత్తాల నుంచి భారీ చెల్లింపుల వరకూ అంతా నగదు ద్వారానే చేసే అవకాశం ఉన్న కొద్ది దేశాల్లో మనది కూడా ఒకటి. ఎంత మొత్తం అయినా నగదు తీసుకునే పరిస్థితి మనదేశంలో ఉంది. ఇప్పుడు ఆ నగదును బ్యాంకులో జమ చేయాలి, లేదా కొత్త నోట్లకు మార్చుకోవాలి. ఏదోవిధంగా ఆసొమ్ము అంతా బ్యాంకింగ్ వ్యవస్థలోకి రావలసిందే. అంటే అంతా తెల్లధనం అయిపోతుంది. ఆ తర్వాత ఏ చెల్లింపు అయినా బ్యాంకు ద్వారా చేయవచ్చు. అంటే ప్రస్తుత నిర్ణయం బ్యాంకులు, కార్డుల ద్వారా చెల్లింపులు పెరిగేందుకు తావిస్తుందని స్పష్టమవుతోంది. మనదేశంలో దాదాపు 100 కోట్ల సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలు ఉన్నాయి. డెబిట్ మరియు క్రెడిట్ కార్డుల సంఖ్య ఇంతకంటే ఎక్కువగా ఉంటుంది. దీన్ని బట్టి బ్యాంకింగ్ లావాదేవీలు ఇకపై అధికం అవుతాయి. ఇప్పటికే ప్రభుత్వం జన్‌ధన్ యోజన కింద సామాన్యులకు బ్యాంకు ఖాతాల సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చింది. దీనివలన బ్యాంకింగ్ కార్యకలాపాలు పెరగనున్నాయి. అలాగే అన్ని ఖాతాలకూ ఆధార్‌ను అనుసంధానం చేయడం, నగదు బదిలీ పథకం వంటి ప్రభుత్వ చర్యలు నగదు లావాదేవీలను తగ్గించే కార్యక్రమాల్లో భాగమే. రూ.500, రూ.1,000 నోట్లను మార్చుకునే వరకూ ఆర్థిక వ్యవస్థలో నగదు లభ్యత తగ్గిపోతుంది. అంతేగాక పాత నోట్లకు పూర్తిగా సరిపడినంతగా కొత్త నోట్లు ఇప్పటికిప్పుడు జారీ అయ్యే అవకాశం లేదు. అందువల్ల తాత్కాలిక కొనుగోళ్లు తగ్గి ఆ మేరకు ద్రవ్యోల్బణం పై ప్రభావం చూపుతుంది. వస్తు, సేవలకు గిరాకీ కొంత కాలం పాటు ఇప్పటి వరకూ ఉన్నంతగా ఉండకపోవచ్చు. దీనివల్ల ద్రవ్యోల్బణం కొంతమేరకు తగ్గే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

ప్ర: ప్రపంచ దేశాలలో కలిసివచ్చేవారితో కలిసి నడుస్తామన్న అమెరికా అధ్యక్ష ఎన్నికల విజేత డొనాల్డ్ ట్రంప్ భారత్ విషయంలో ఎలాంటి విధానాలు అనుసరించబోతున్నారు? ఆసియా దేశాలతో సత్సంబంధాలు ఎలా కొనసాగిస్తారు? భారత్‌కు ట్రంప్ అనుకూలమా? లేక వ్యతిరేకమా?

-ఎం.కళ్యాణి, మెదక్

జ: ప్రస్తుత అధ్యక్షుడు బరాక్ ఒబామాకు, ప్రధాని నరేంద్ర మోడీ మధ్య అపూర్వమైన రీతిలో సాన్నిహిత్యం ఏర్పడింది. ఫలితంగా అమెరికా విశ్వసనీయమైన భాగస్వామిగా ఇండియా ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నది. ఇప్పుడు అధికారమార్పిడి జరుగబోతున్నది. రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీచేసిన డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షపీఠాన్ని అధిరోహించబోతున్నారు. ముందుగా ట్రంప్‌కు అభినందనలు తెలిపినవారిలో ప్రధాని నరేంద్రమోడీ ఉన్నారు. అగ్రరాజ్యంతో దోస్తీని పక్కా చేసుకోవడం బహుశా ఆయన ఉద్దేశమై ఉంటుంది. ఎందుకంటే పాక్-చైనా కూటమికి వ్యతిరేకంగా అమెరికాను భాగస్వామిగా చేసుకోవాలని ఇండియా చూస్తున్నది. మరి ట్రంప్ మనసులో ఏముంది? తన ప్రచార కార్యక్రమంలో ట్రంప్ ఇండియా గురించి పలు సందర్భాల్లో ప్రస్తావించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఒకటిగా భారత్‌ను ఒక సందర్భంలో ప్రశంసించారు. మరో సందర్భంలో ఇండియా అమెరికా ఉద్యోగాలను ఎత్తుకుపోతున్నదని అన్నారు. ట్రంప్ వైట్‌హౌస్ విధానాలు ఏరూపు తీసుకుంటాయో అనేది సహజంగానే ఇండియా జాగ్రత్తగా గమనిస్తున్నది. అయితే ఈసరికే కొన్ని సానుకూల సంకేతాలు వెలువడ్డాయి. చైనాకు వ్యతిరేకంగా దక్షిణ కొరియా, జపాన్ అణ్వాయుధాలు సమకూర్చుకోవాలని ట్రంప్ అన్న మాటలు గమనార్హం. దక్షిణ చైనా సముద్రంలో అమెరికా సైనిక ఉనికిని పెంచుతానని కూడా ఆయన అన్నారు. చైనా అనుసరిస్తున్న ప్రతికూల వాణిజ్య విధానాలకు వ్యతిరేకంగా చర్య తీసుకుంటానని అన్న మాటలు ఇండియాకూ ఇబ్బందికరమైనవే. ఎందుకంటే అమెరికాకే ప్రథమ ప్రాధాన్యం అనే నినాదంపై ఎన్నికైన ట్రంప్ వాణిజ్య విధానాలు గ్లోబలైజేషన్ ఫలితాలు అనుభవిస్తున్న ఇండియాకు ఇబ్బందికరంగానే ఉండొచ్చు. రష్యాను శత్రుదేశంగా చూడొద్దన్న ట్రంప్ ఆలోచన మాత్రం భారత్‌కు అనుకూలంగా పనిచేయవచ్చు. ఎందుకంటే రష్యా అగ్రరాజ్యంగా మళ్లీ తన హోదాను నిలబెట్టుకోగలిగితే చైనాతో జతకట్టే ఆలోచనకు దూరంగా ఉంటుంది.

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072
మెయిల్ అడ్రస్

లెజెండ్

ప్రపంచ దిక్సూచి కెప్టెన్ కుక్

600 ప్రాంతంలో డచ్ దేశస్తులు ఇండోనీషాతో వ్యాపారం చేసేవారు. ఇండొనేషియా ఆస్ట్రేలియాకి ఉత్తరాన ఉంది. ఆ కాలంలో కొన్ని డచ్ ఓడలు ఆస్ట్రేలియా యొక్క ఉత్తర సముద్ర తీరాన్ని చేరుకున్నాయి. డచ్ గవర్నర్ వాన్ దివిమెన్, అబెల్ తాస్మాన్ అనే నావికుణ్ణి, ఆస్ట్రేలియా దక్షిణ భాగానికి పంపాడు. అప్పుడు తాస్మాన్ ప్రస్తుత తాస్మనియాను కనుగొని, దానికి వాన్ దివిమెన్ స్ లాండ్ అని పేరు పెట్టాడు. తరువాత దాని పేరు, తాస్మాన్ గౌరవార్థం, తాస్మానియా అని మార్చారు.

క్యాప్టెన్ కుక్ వాడిన వాడ ఇంగ్లాండు వారు దక్షిణమున ఒక పెద్ద దీవి ఉండాలని తెలుసుకున్నారు. అందువల్ల వాళ్ళు కెప్టెన్ జేమ్స్ కుక్‌ని పసిఫిక్ మహాసముద్రం వైపు పంపారు. అతడి ఓడ, అతడి రహస్య గమ్యం టెర్రా ఆస్ట్రాలిస్ (అంటే దక్షిణ భూమి). అతడి పయనం చాలా అనుకూలముగా సాగింది. ముందుగా వాళ్ళు న్యూజీలాండ్ కనుగొన్నారు. దాన్ని దాటి పశ్చిమ దిక్కున వెళ్లారు. అప్పుడు టాం హిక్స్ అనే కుర్రవాడికి దూరంలో భూమి కనిపించింది. క్యాప్టెన్ కుక్ ఆ చిన్న పాటి భూమిని, పాయింట్ హిక్స్ అని పేరు పెట్టాడు. తీరం వరుకు వెళ్ళిన తరువాత క్యాప్టెన్ కుక్ ఆ భూమికి, న్యూ సౌత్ వేల్స్ అని పేరు పెట్టాడు. శాస్త్రవేత్తలు సర్ బ్యాంక్స్ మరియు డా.సొలాండర్ అక్కిడికి వెళ్ళి చూసి ఆశ్చర్యపోయారు.. ఎందుకంటే వాళ్ళు ఇంతకు ముందెప్పుడు చూడనటువంటి వృక్ష, జంతు మరియు పక్షి జాతులు వాళ్ళకు కనపడ్డాయి. చాలా వృక్ష జాతులను ఓడలో ఇంగ్లాండుకు తీసుకెళ్ళారు.

క్యాప్టెన్ కుక్ అక్కడ ఉన్న అబొరిజైన్స్, వాళ్ళ సహహమైన జీవనశైలి, వాళ్ళు చేపలు పట్టడం, వేటాడటం, పళ్ళు ఏరుకోవడం చూసాడు. కానీ అక్కడ ఇళ్ళు కానీ ఆవరణములు కానీ లేవు. ప్రపంచంలో చాలా చోట్ల అక్కడ ఉంటున్న ప్రజలు, ఏదో ఒక రకముగా ఈ భూమి నాది అని చెప్పుకుంటారు. ఒక గోడ కట్టుకోవచ్చు, ఒక గీత గీసుకోవచ్చు. కాని అబొరిజైన్స్ అలాంటివేమి చేయలేదు. అందువల్ల క్యాప్టెన్ కుక్ ఇంగ్లాండు ప్రభుత్వానికి ఆ భూమి ఎవరిదీ కాదని చెప్పాడు. దీని వల్ల అబొరిజైన్స్ కి ముందుముందు చాలా కష్టాలు వచ్చాయి.

కెప్టెన్ జేమ్స్ కుక్ శోధనల ఫలితంగా అనేక దేశాల వారు దక్షిణ మహాసముద్రం చుట్టూ తిరుగనారంభించారు. 1820 సంవత్సరంలో కెప్టెన్ బెల్లింగ్ షాసెన్ అనే నావికునితో పాటు మరో రెండొందల మంది నావికులతో అంటార్కిటికా వైపు పంపింది నాటి సోవియట్ రష్యా ప్రభుత్వం. 1820 జనవరి 27నాడు, తొలిసారిగా అంటార్కిటికా పైని దూరపు కొండ మానవుడి కంటపడింది. అలా బెల్లింగ్ షాసెన్ అంటార్కిటికాను చూసిన తొలి మానవుడిగా నిలిచిపోయాడు. (ఇది జరిగి నేటికి 191 సంవత్సరాలైంది). ఆ తర్వాత కెప్టెన్ జేమ్స్ వెడ్డెల్ అనే బ్రిటీష్ నావికుడు 1820, 21, 22 సంవత్సరాల్లో దక్షిణ ధృవం తాలూకు పరిశోధనల్లో గణనీయమైన అనుభవాన్ని సంపాదించాడు. 1823లో ఫిబ్రవరి 20న అంతకు ముందు దక్షిణంగా ఏ మానవుడూ వెళ్లలేనంత దూరం వెళ్లగలిగాడు. 1840 ప్రాంతాల్లో బ్రిటీష్, ఫ్రెంచ్, యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వాలు అంటార్కిటికా పరిశోధనా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాయి. ఫ్రాన్స్ దేశం కెప్టెన్ జూల్స్ సెబాస్టియన్ డ్యుమౌంట్ డి ఉర్విల్లి నాయకత్వాన ఒక ఓడను పంపింది. అమెరికా కెప్టెన్ ఛార్లెస్ విల్స్ నాయకత్వాన ఒక ఓడను పంపితే, బ్రిటీష్ కెప్టెన్ జేమ్స్ క్లార్క్ రాస్ సారథ్యంలో ఒక ఓడను పంపింది. ఈ ముగ్గురూ అంటార్కిటికాలోని మూడు వేర్వేరు భాగాల వైపుగా కేంద్రీకరించారు. చివరికి అదొక పెద్ద ఖండంగా నిర్ధారించగలిగారు.

జేమ్స్ రాస్‌కు దక్షిణ ధృవం కనుక్కొనే పనిని అప్పగించారు. ఎందుకంటే, 1831లోనే అతను ఉత్తర ధృవాన్ని కనుక్కొన్నాడు. ఆ అనుభవం, నమ్మకం, విజయం అతనిని దక్షిణ ధృవాన్ని కనుగొనే పనికి పురమాయించాయని చెప్పాలి. దక్షిణ ధృవాన్ని కనుక్కొనే దిశగా అతడు తన అన్వేషణలో ఒక మంచు షెల్ఫ్ వల్ల ముందుకు సాగలేకపోయాడు. (దాన్నే తొలుత విక్టోరియా బ్యారియర్ అన్నారు. కానీ ఆ తర్వాత రాస్ పేరున పునర్నామకరణం చేశారు.) ఐతే దక్షిణ ధృవం చేరడం ఒక ఛాలెంజ్‌గానే మిగిలిపోయింది. 1902 సం.లో టెర్రానోవా అనే పేరుతో ఒక ఓడను తీసుకొని బ్రిటీష్ నావికుడు కెప్టెన్ ఆర్.ఎఫ్.స్కాట్ (రాబర్ట్ ఫాల్కన్ స్కాట్) బయల్దేరాడు. విజయపుటం చుల్లో కేవలం 800 కి.మీ.ల దూరం ఉండగా వెనుదిర గాల్సి వచ్చింది. ఎందుకంటే, ఆయన బృందంలోని వారంతా విటమిన్ సి లోపంతో బాధపడటం ఆరంభించారు. ఆయన వెంట తీసుకెళ్లిన కుక్కలకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. టీంలో ప్రధాన సభ్యులు ముగ్గురు షాకెల్‌టన్, విల్సన్, స్కాట్. ముగ్గురూ దాదాపు చనిపోయే స్థితికి వెళ్లారు. అది నిజంగా వారి దురదృష్టమనే చెప్పాలి.



శిశువు హాయిగా నిద్రించే ఉయ్యాల, మృతుడు శాశ్వతంగా నిద్రించే సమాధి, ఈ రెంటిపైనా మెరిసే తార మానవుడి ఆశ. -అరవింద యోగి

నా కల... కళ

నా కల వేరొకరికి నిజమై
నిత్యం మురిపిస్తూనే ఉంది
నా కళ వేరొకరికి వేడుకై
అనునిత్యం అలరిస్తూనే ఉంది
నా కల నాలోని కళని రేపుతుంది
నా కళ నా కలల్ని,
మీ కళ్ళ ముందుంచుతుంది
నా కల నన్నొక ఉన్నత స్థానంలో నిలిపేది
నా కళ ఆ స్థానానికి మార్గం చూపేది
నా కల నా బాగు కోరే మీ అందరికోసం
నా కళ మీరే నేనని చూపడం కోసం

భారతీయ రైల్వేలు

నా ప్రయాణంలో ఒక
భాగం
నా ఆలోచనలకి ఊతం
ప్రకృతి సోయగాలని,
పల్లె సరాగాలని,
పేదల ప్రేమల్ని,
పెద్దల బంధాలని,
యువత ముచ్చట్లని,
నవత అల్లర్లని
అల్లిబిల్లిగా... అల్లి, నను
గిల్లి...
అలుపులేని ప్రయాణాల్లో,
బడలిక లేని జీవితాల్లో
అందమైన రంగులద్ది,
ఆనందానుభూతులు దిద్ది,
ఆత్మీయమయ్యాయి
నా జీవితంలో ఓ భాగమయ్యాయి



– బొడ్డు మహేందర్

రన్నింగ్ వాయిస్

పజిల్స్ పెంచాలి

ఈ వారం వింతలు విశేషాలు ఎంతగానో బాగున్నాయి. వాస్తు సమాధానాలు సంతృప్తికరంగా ఉంటున్నాయి. న్యూమరాలజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాము. చక్కని శీర్షికను ఇలాగే కొనసాగించండి. పిల్లల పేజీలు పెంచితే బాగుంటుంది. ఎక్కువగా పజిల్స్ ఇస్తే మరింత బాగుంటుంది.

–హేమంత్, మౌలాలి

కలర్ పేజీలు

కవర్ పేజీ కథనం సందర్భోచితంగా ఉంటోంది. పబ్లిక్‌ను ఇన్‌వాల్వ్ చేసే శీర్షికలు ఇస్తే బాగుంటుంది. అలాగే పాఠకుల అనుభవాలతో కూడిన ఓ శీర్షిక నిర్వహించండి. యూత్‌ను ఎంకరేజ్ చేసే శీర్షికలు, ఆడవారికి నచ్చే ఐటమ్స్ అన్నీ కవర్ అయితే సండే మరింత జనరంజకంగా ఉంటుంది. అన్నీ కలర్ పేజీలలో ఉండేలా చూడండి.



వింతలు విశేషాలు

ఈ వారం వింతలు విశేషాలు ఎంతగానో బాగున్నాయి.వాస్తు సమాధానాలు సంతృప్తికరంగా ఉంటున్నాయి. న్యూమరాలజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాము. చక్కని శీర్షికను ఇలాగే కొనసాగించండి. పిల్లల పేజీలు పెంచితే బాగుంటుంది. ఎక్కువగా పజిల్స్ ఇస్తే మరింత బాగుంటుంది.

–వెంకట్, గొల్లపూడి

'కూని'రాగాలు

సంతృప్తికి సమాధానం దొరకదు..!
మనస్సుకు వయస్సు అడ్డంకాదు..!!

ఊహించని మలుపులే జీవితగమనం..!
గతించని జ్ఞాపకమే చరిత్రల మస్తకం..!!

మాటలు మనసుతో పెనవేసుకోవాలి..!
మనుషులు స్వార్థంతో స్నేహం మానాలి..!!

వెలుగుతోపాటు చీకటి నీ రుచించాలి..!
జిలుగులలో అభివృద్ధి అంచనా తగదు..!!

దూరం పెరిగేకొద్దీ దగ్గర కావాలనిపించాలి..!
దగ్గరే ఉన్నదానికి గుర్తింపు ఇవ్వాలనిపించాలి..!!

- కూనిరెడ్డి శ్రీనివాస్

విజ్ఞాన వినోదాల కలయిక

ఈ వారం టర్నింగ్‌పాయింట్‌లో ఇచ్చిన కడియం శ్రీహరి వివరాలు ఆశ్చర్యం కలిగించాయి. కూలిపని చేసి చిన్నప్పుడే...కష్టాలను గొంతులో దాచుకున్న శివుడిలా...పేదరికం తన ప్రతిభకు ఆటంకం కలిగించలేదని నిరూపించడమేకాదు...ఎందరికో స్ఫూర్తిదాయులయ్యారు. ఆయనలోని సింప్లిసిటీని సూచిస్తోంది టర్నింగ్‌పాయింట్...ఇదే వారం వైట్ హౌస్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీల గురించి ఎంతో విజ్ఞానదాయకంగా ఇచ్చారు. మాకు రెండురకాలుగా ఆదివారం అనుబంధం ఉపయోగపడుతోంది.

కె. భగవాన్లు, ముజ్జిగూడెం

★★★

పత్రికల ప్రస్థానం

సూర్య సంవత్సరకాలం పూర్తిచేసుకున్న సందర్భంగా మా హృదయపూర్వక అభినందనలు. ఇంతకాలానికి బడుగుల తరుపున ఒక పత్రిక రావడం పత్రికా చరిత్రలోనే ఒక నూతన అధ్యయనానికి శ్రీకారం అని చెప్పవచ్చు. తెలుగు పత్రికల గురించి కొన్ని గణాంకాలు ఇచ్చారు. అందులో సూర్య కూడా రికార్డ్ సృష్టించినందుకు చాలా సంతోషం. ఇదే సంతోషాన్ని పదికాలాలపాటు నిలబెట్టుకోవాలి. ఎందరో అభిమానులను సొంతం చేసుకున్న పత్రిక సూర్య. ఆల్‌ద బెస్ట్...

పి. జనార్థన్, చీరాల

ఫన్ చ్







నారు

జ్ఞానం, విజ్ఞానం సంపాదించుకోవాలని అందరూ అభిలషించేవారే. అయితే వాటికి మూల్యం చెల్లించడానికి ఇష్టపడేవారెవ్వరూ లేరు. -జువెనల్



యాక్షన్ అడ్వెంచరస్ చిత్రాలకు ప్రతీకగా నిలిచి సంచలన విజయం సాధించిన సిరీస్ 'ఇండియానా జోన్స్'. యావత్ ప్రపంచ ప్రేక్షకుల విశేష ఆదరణతో కాసుల వర్షం కురిపించిన యాక్షన్ అడ్వెంచరస్ సిరీస్ 'ఇండియానా జోన్స్' గురించి తెలుసుకుందాం...



రైడర్స్ ఆఫ్ ది లాస్ట్ ఆర్క్

పెరులోని ఓ పురాతన దేవాలయంలో ఉన్న బంగారు విగ్రహాన్ని కనిపెట్టడం కోసం ఒక ఆర్కియాలజిస్ట్ చేసిన సాహసం నేపథ్యంలో స్టీవెన్ స్పీల్‌బర్గ్ రూపొందించిన అమెరికన్ యాక్షన్ అడ్వెంచరస్ చిత్రమిది. 1936లో అమెరికాకు చెందిన ఆర్కియాలజిస్ట్ ఇండియానా జోన్స్‌ను నాజీ దేశంలో ఉన్న బంగారు విగ్రహాన్ని కనిపెట్టమని పంపిస్తారు. ఈ జర్నీలో భాగంగా ఇండియానా జోన్స్ సౌత్ అమెరికాలో ఆ బంగారు విగ్రహాన్ని వెతుకుతున్న సమయంలో కొంతమంది దుష్టుల చేతికి చిక్కుతాడు. వారితో పోరాడి ఎట్టకేలకు ఆ ప్రమాదం నుంచి బయటపడి, ఒక మ్యూజియమ్ క్యూరేటర్ ద్వారా ఆ విగ్రహం నేపాల్, ఈజిప్ట దేశాల్లో ఉందని తెలుసుకుంటాడు. ఆక్కడికి చేరుకునే సమయంలో సైతం పలు భారీ అడ్డంకులు ఎదురవుతుంటాయి. దుష్టులు (దెయ్యాలు), నాజీలు వెంటాడుతుంటారు. దుష్టులను ఎదుర్కొని నాజీలతో రాజీ కుదుర్చుకుని తన లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇండియానా జోన్స్ చేసిన సాహసోపేత పోరాటమే ఈ చిత్రం. ఫొటోగ్రఫీ ప్రధానంగా ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగే ఈ చిత్రం అప్పట్లో ఒక సంచలనం సృష్టించింది. ముఖ్యంగా యాక్షన్ ఎడ్వెంచరస్‌గా చిత్రంగా విశేష ప్రేక్షకాదరణ పొందింది. ఇందులో ఇండియానా జోన్స్ పాత్రలో హరీసన్ ఫోర్డ్ నటన ఆకట్టుకుంటుంది. ఈ సినిమా తొమ్మిది విభాగాల్లో ఆస్కార్ బరిలో నిలబడి బెస్ట్ ఆర్ట్ డైరెక్షన్, ఎడిటింగ్, సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగాల్లో ఆస్కార్ అవార్డులను దక్కించుకుంది. అలాగే సౌండ్ ఎఫెక్ట్స్ ఎడిటింగ్ విభాగంలో ప్రత్యేక అవార్డును సొంతం చేసుకుంది. ఈ చిత్రంతో 'ఇండియానా జోన్స్' అనే పాత్రకు పునాది పడింది. 1981లో విడుదలైన ఈ చిత్రం ఆ ఏడాదిలో అత్యధిక కలెక్షన్లు వసూలు చేసిన సినిమాగా నిలిచింది. సుమారు 39కోట్ల డాలర్లు వసూలు చేసి రికార్డు సృష్టించింది. అంతేకాదు 'ఇండియానా జోన్స్' సీరిస్‌కి నాంది పలికింది కూడా.

ఇండియానా జోన్స్ నేపాల్, ఈజిప్ట్ అపరేషన్ పూర్తయిన తర్వాత ఇండియాలో చేసిన సాహస యాత్ర నేపథ్యంలో దర్శకుడు స్టీవెన్ స్పీల్‌బర్గ్ 1984లో రూపొందించిన అమెరికన్ అడ్వెంచరస్ చిత్రమిది. 'రైడర్స్ ఆఫ్ ద లాస్ట్ ఆర్క్' చిత్రానికి ప్రీక్వెల్‌గా ద కంప్లీట్ అడ్వెంచరస్ ఆఫ్ ఇండియానా జోన్స్ పుస్తకంలోని 23వ చాప్టర్ ఆధారంగా రూపొందించారు. ఒక మహిమాన్విత రాయిని కనుగొనేందుకు ఇండియాకు వచ్చిన ఇండియానా జోన్స్‌కి, ఆ రాయి ఓ మాయల మాంత్రికుడి వద్ద ఉందని తెలుస్తుంది. ఆ మాంత్రికుడు పిల్లలు కిడ్నాప్ చేసి నిప్పుల్లో పడేసి అమ్మవారికి బలిస్తుంటాడు. ఇది గమనించిన ఇండియానా జోన్స్ ఆ మాయల మాంత్రికుడి మాయలను కట్టడి చేసి, చిన్న పిల్లలను రక్షించేందుకు చేసిన సాహస పోరాటమే ఈ సినిమా. ఇండియానా జోన్స్ క్యారెక్టర్ సిరీస్‌లో రెండో చిత్రంగా రూపొందిన ఈ సినిమా విశేష ప్రేక్షకాదరణ పొందింది. ప్రేక్షకులను థ్రిల్ ఫీలయ్యేలా చేసింది. ముఖ్యంగా భారత్ నేపథ్యంలో వచ్చిన ఒక హాలీవుడ్ చిత్రంగా ఇది భారతీయ ప్రేక్షకుల ఆదరణ సైతం పొందింది. విజువల్ ట్రీట్‌గా నిలిచిన ఈ చిత్రంలోనూ ఇండియానా జోన్స్‌గా హారిసన్ ఫోర్డ్ తనదైన నటవిశ్వరూపం చూపించారు. సందర్భానుసారంగా కామెడీని పండిస్తూనే యాక్షన్ సన్నివేశాల్లో అదరగొట్టారు. మాయల మాంత్రికుడి పాత్రలో బాలీవుడ్ నటుడు అమ్రీష్ పురి ఆద్యంతం ఆకట్టుకున్నారు. విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్ అవార్డుతోపాటు బ్రిటీష్ అకాడమీ అవార్డు వంటి పలు అంతర్జాతీయ పురస్కారాలను దక్కించుకుందీ చిత్రం. అలాగే సుమారు 33 కోట్ల డాలర్లు వసూలు చేసింది.

తన దగ్గరున్న ఓ క్లూ ఆధారంగా బంగారు నిక్షేపాల గనిని కనిపెట్టడానికి ఇండియానా జోన్స్ చేసిన సాహస యాత్ర నేపథ్యంలో దర్శకుడు స్టీవెన్ స్పీల్‌బర్గ్ 1989లో రూపొందించిన అమెరికా అడ్వెంచరస్ చిత్రమిది. డైరీలో గీసిన మ్యాప్ ఆధారంగా వెళితే భారీ బంగారు నిక్షేపాలున్న గని దొరుకుందని తనయుడు ఇండియానా జోన్స్‌కి తండ్రి డా.హెన్రీ జోన్స్ చెప్పి పంపిస్తాడు. ఈ సాహస యాత్ర చేసే క్రమంలో ఎదురైన ఓ దొంగల ముఠా ఆటకట్టించి, వారి ద్వారా గని గురించి తెలుసుకుంటాడు. ఇదే సమయంలో జోన్స్ తండ్రిని నాజీలు అపహరించుకుపోతారు. నాజీలను అంతమొందించి బంగారు గని కనిపెట్టేందుకు ఇండియానా జోన్స్ చేసిన సాహసమే ఈ చిత్రం. ఇందులో ఇండియానా జోన్స్ పాత్రలో హారిసన్ ఫోర్డ్ పాత్ర ఆద్యంతం ఆకట్టుకుంటుంది. ఒళ్లు గగుర్పొడిచే




సాహసాలు చేస్తూ ఆయన చూపించిన నటనకు సినీ విమర్శకులు సైతం ఫిదా అయ్యారు. అలాగే ఇదొక భారీ సాహసోపేత చిత్రమని కూడా ప్రశంసించారు. ఇండియానా జోన్స్ తండ్రి పాత్రలో సీన్ కానరీ కూడా తనదైన నటనతో మెప్పించారు. ఈ సినిమా ఉత్తమ సౌండ్ ఎడిటింగ్ విభాగంలో ఆస్కార్ అవార్డును, బ్రిటీష్ అకాడమీ అవార్డులతోపాటు 47కోట్ల డాలర్లు వసూలు చేసి రికార్డు సృష్టించింది. రహస్య కళాఖండాలను కనిపెట్టడానికి వెళ్ళిన ఇండియానా జోన్స్‌ని సోవియట్ యూనియన్ పోలీసు అధికారులు బంధించడమనే ఇతివృత్తంతో దర్శకుడు స్టీవెన్ స్పీల్బర్గ్ 2008లో రూపొందించిన అమెరికన్ అడ్వెంచరస్ చిత్రమిది. రహస్యమైన పుర్రెలను, వాటిలో ఉన్న మర్మాన్ని కనిపెట్టేందుకు సహచరులతో కలిసి ఇండియానా జోన్స్ రష్యా వెళ్తాడు. అక్కడ రష్యా ఏజెంట్స్ ఇండియానా జోన్స్‌ని అరెస్ట్ చేస్తారు. సోవియట్ యూనియన్ పోలీసుల నుంచి తప్పించుకుని పారిపోయే క్రమంలో ఓ పెద్ద గుహలోకి వెళ్తాడు. పుర్రెలతో ఓ మాంత్రికురాలు ఆ గుహలోకి వచ్చిన వాళ్ళని చంపేస్తుంది. అనుకోకుండా ఆ గుహలోకి చేరిన ఇండియానా జోన్స్‌ను ఆ మాంత్రికురాలిని ఎలా ఎదుర్కొన్నాడనే ఇతివృత్తంతో రూపొందించిన చిత్రమిది. ఇండియానా జోన్స్ క్యారెక్టర్ సిరీస్‌లో నాల్గవ చిత్రంగా తెరకెక్కిన ఈ చిత్రం సంచలన విజయం సాధించింది. గత మూడు చిత్రాలతో పోల్చితే ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేషాదారణ వచ్చింది. సినీ విమర్శకులు సైతం ఈ చిత్రాన్ని ప్రశంసలతో ముంచెత్తారు. ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగే ఈ చిత్రం ప్రేక్షకులను విజువల్ ట్రీట్‌తో మంత్ర ముగ్ధుల్ని చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 80 కోట్ల డాలర్లు వసూలు చేసి రికార్డు సృష్టించడంతోపాటు ఇండియానా జోన్స్ సినిమాల సిరీస్‌లో అత్యధిక వసూళ్లను రాబట్టిన చిత్రంగా నిలిచింది. పలు అంతర్జాతీయ అవార్డుల్ని సైతం సొంతం చేసుకున్న ఈ చిత్రాన్ని కొన్ని కారణాల రీత్యా రష్యా దేశం బ్యాన్ చేసింది.

వీటితోపాటు ఇండియానా జోన్స్ యంగ్ ఏజ్‌లో ఉన్నప్పుడు చేసిన అడ్వెంచర్స్, కొత్తకొత్త వస్తువులను కనిపెట్టే క్రమంలో వేటగాడిగా మారి ఆయనెలాంటి ధైర్యసాహసాలు చేశారు. శత్రువులను ఎదుర్కొని ఎలా నిలబడ్డాడనే ఇతివృత్తంతో రూపొందిన 'ద యంగ్ ఇండియానా జోన్స్ క్రానికల్' పై టెలివిజన్ సీరిస్‌ను రూపొందించారు.

ఈ చిత్రాన్ని రి ఎడిటింగ్ చేసి 22 టెలివిజన్ సీరియల్స్‌గా ప్రసారం చేశారు. 'యంగ్ ఇండియానా జోన్స్ అండ్ ద కర్స్ ఆఫ్ ద జాకల్' చిత్రాన్ని ఎడిటింగ్ చేసి మొదటగా 'ద ఎడ్వెంచరస్ ఆఫ్ యంగ్ ఇండియానా జోన్స్'ను రూపొం దించారు. ఇది విశేషాదరణ పొందడంతో వరుసగా 'ప్యాషన్ ఫర్ లైఫ్', 'ద పెరిల్స్ ఆఫ్ కుపిడ్', 'ట్రావెల్స్ విత్ ఫాదర్', 'జర్నీ ఆఫ్ రేడియన్స్', 'స్ప్రింగ్ బ్రేక్ అడ్వెంచర్', 'లవ్స్ స్వీట్ సాంగ్', 'ట్రెంచెన్ ఆఫ్ హెల్', 'డెమన్స్ ఆఫ్ డిసెప్షన్', 'ద ఫాంటమ్ ట్రైన్ ఆఫ్ డూమ్', 'ఒగంగా ద గివర్ అండ్ టేకర్ ఆఫ్ లైఫ్', 'అటాక్ ఆఫ్ ద హాక్‌మెన్', 'అడ్వెంచరస్ ఇన్ ద సీక్రెట్ సర్వీస్', 'ఎస్పియోనేజ్ ఎస్కేప్స్', 'డేర్‌డెవిల్స్ ఆఫ్ ద డిసెర్ట్', 'టేల్స్ ఆఫ్ ఇన్నోసెన్స్', 'మాస్క్స్ ఆఫ్ ఎవిల్', 'ట్రెజర్ ఆఫ్ ద పియోకాక్స్ ఐ', 'విండ్స్ ఆఫ్ ఛేంజ్', 'ద మిస్టెరీ ఆఫ్ ద బ్లూస్', 'ద స్కాండల్ ఆఫ్ 1920', 'హాలీవుడ్ ఫోల్లీ' వంటి టెలివిజన్ సీరిస్‌ను ప్రసారం చేశారు. టెలివిజన్ సిరీస్ సైతం ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ పొందాయి. అంతేకాకుండా వీడియో గేమ్స్, థీమ్‌పార్కులు, ఆటవస్తువులు వంటి వాటికి బ్రాండ్‌గా నిలిచి ఆకట్టుకున్నాయి.









డాక్టరు కాబోయి యాక్టరయ్యా'ననడం సినిమానటులకు నాలుక చివరుండే నానుడి. దీనికి కొద్ది దగ్గరలో డాక్టర్ కాబోయి కెమరామన్ అయినవాడు పి.జి.వింద. ఫిల్మాటోగ్రఫీలో పట్టాపొంది మధు అంబట్ వద్ద అసిస్టెంట్ కెమరామన్‌గా పనిచేశాడు. ఆ తర్వాత కొన్ని డాక్యుమెంటరీలు, యాడ్ ఫిలింలూ తీసి, 'గ్రహణం'తో పరిశ్రమ కంట్లో పడ్డాడు. 'నందనవనం 120 కి.మీ.', 'అనుమానాస్పదం', 'అష్టాచెమ్మా', 'వినాయకుడు' లాంటి డజను చిత్రాలకు ఛాయాగ్రాహకుడిగా పనిచేశాడు. చిల్డ్రన్స్ ఫిలిమ్ 'లోటస్ పాండ్'తో డైరెక్టరుగా మారాడు. తన అందమైన అనుభవాల రీలుని కెమరాకన్నులో సెట్ చేసి 'హ్యాపీడేస్' రూపంలో మనకు చూపబోతున్నాడిలా.

డాక్టర్ కావాలనుకుని కెమెరామెన్ అయ్యా

-పి.జి.విందా

కౌమార, యవ్వన దశలతో పోలిస్తే నా మనసుపై గాఢమైన ముద్ర వేసింది మాత్రం బాల్యమే. అప్పటి అనుభవసారమే జీవితంలో సరైన దిశగా అడుగులు వేయడానికి దిక్సూచిలా పనిచేసింది. ఆ అందమైన బాల్యం తాలూకూ జ్ఞాపకాలన్నీ ఇప్పటికీ తడి తడిగా, తాజాగా పరిమళిస్తూనే ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా, నాగర్‌కర్నూల్‌కు సమీపంలో ఉన్న 'పాలెం' మా ఊరు. స్థానికంగా వెంకటేశ్వరుడి గుడి ఉండడంతో 'దేవుని పాలెం'గా ప్రసిద్ధి. వ్యవసాయక కుటుంబం కావడంతో పాడిపంటలతో మమేకమై గడిచిన బాల్యం నాది. పొలం పనులతో పాటు, పితికిన పాలను ఇంటింటికి వెళ్లి పోసి వచ్చేవాణ్ణి. ఇన్ని పనులు చేస్తూ కూడా చదువులో క్లాస్ ఫస్ట్ అంటే మాటలు కాదు కదా. అంచేతే సెవెన్త్ పూర్తవగానే ఏ.పి. రెసిడెన్షియల్ సీటు దానంతకదే నన్ను వెదుక్కుంటూ వచ్చింది.

బాల వైద్యశిఖామణిగా...

నాన్న అప్పుడప్పుడు నాటు వైద్యం



చేస్తుండేవాడు. తేలు కుట్టినా, గాలి సోకినా జనం ఆయన దగ్గరకు వచ్చి మంత్రం వేయించుకునేవాళ్లు. ఒకసారి నాన్న ఊర్లో లేనప్పుడు ఒకావిడ కడుపునెప్పితో బాధపడుతూ వచ్చింది. అప్పటికే సైన్స్ ప్రకారంగా ఉప్పు, చక్కెర కలిపిన నీటిని తాగిస్తే కొంత ఉపశమనం కల్గుతుందని కనిపెట్టాను. ఆవిడ ముందే కాస్త ఉప్పుని చేతిలోకి తీసుకుని నా కొచ్చిన భాస్కర శతకం శ్లోకాల్ని రెప్పలు అల్లాడించి చదువుతూ మంత్రించినట్టు ఫోజు కొట్టాను. ఆమె నిజంగానే మంత్రం చదువుతున్నానని అనుకుంది. శ్లోకం చదివేసి నీటిలో ఆ ఉప్పుని, చక్కెరను కలిపి తాగించాను. ఆవిడ కొద్దిసేపట్లోనే తేరుకుని 'నీ కడుపు సల్లగుండా, తగ్గిందయ్యా' అని దీవించి వెళ్లింది. అలా బాలవైద్య శిఖామణిగా వెలిగిపోయా. చేపల వేట కూడా యమ సరదాగా ఉండేది మొదట్లో. ఒకసారి బురద కుంటలో దిగి చేపనుకొని పాముని పట్టుకున్నాను. అంతే! ఆ దెబ్బతో మళ్లీ ఎప్పుడూ చేపల జోలికి వెళ్లే లేదు. మొహర్రం వచ్చినప్పుడు అలాయ్ మధ్యలో కాల్చడానికి తొట్టిగ్యాంగుతో కలిసి కర్రమొద్దుల్ని దొంగిలించి తెచ్చేవాణ్ణి. ఆ మర్రోజు ఆ ఇంటివాళ్లతో తిట్లు మామూలే.

అడ్వంచర్ బుర్రలే...

బీచుపల్లి ఏ.పి. రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో చదివేరోజుల్లో నేను చేసిందంతా అడ్వంచరే. మా హాస్టల్ పక్కనే కృష్ణానది ప్రవహించేది. చుట్టూతా చిట్టడివి. అడవి మధ్యలో కలువల కొలనుండేది (నా 'లోటస్ పాండ్' సినిమాకు ప్రేరణ). వనవాసంలో తిరిగే రామ, లక్ష్మణ, ఆంజనేయుల్లా మాకు మేమే ఊహించుకుని ధనుర్బాణాలతో సంచరించేవాళ్లం. వెదురు బద్దలతో ధనుస్సు, బాణాలూ తయారుచేసుకునేవాళ్లం. ఒకసారి గురిచూసి నా (రామ) బాణంతో ఒక పావురాన్ని కింద పడగొట్టేశాను. తర్వాత దాని బాధ చూసి చాలా జాలేసింది. పావురాన్ని హాస్టల్‌కి తీసుకొచ్చి ప్రథమ చికిత్స చేశాం. దాన్ని మా దగ్గరే ఉంచుకుని రోజూ గింజలు వేస్తూ, నీరు తాగిస్తూ అది కోలుకునేలా చేశాం. స్టడీ అవర్స్‌లో ఎవడైనా చదువుతూ చదువుతూ కునికాడంటే చాలు వాడికి నా దగ్గరున్న రంగుల్తో మీసాలు పెట్టేవాణ్ణి. మీసాలు ఎవడికైతే ఉన్నాయో వాడు పడుకున్నట్టు లెక్క. మీసాలరాయుళ్లను చూడగానే టీచర్ బెత్తానికి పని చెప్పేవాడు.

డిగ్రీ అయ్యాక సరాసరి హైద్రాబాద్ వచ్చేసి జెఎన్‌టియు ఫిలిం ఆటోగ్రఫీ కోర్సులో చేరిపోయాను. చివరి సంవత్సరంలో ప్రముఖ ఛాయాగ్రాహకుడు మధు అంబట్ వద్ద అసిస్టెంట్ ఫోటోగ్రాఫర్‌గా ('లజ్జ' హిందీ సినిమాకి) అవకాశం రావడం, తర్వాత నా మిత్రుడు అల్‌తాఫ్ ద్వారా మోహనకృష్ణ ఇంద్రగంటి పరిచయం, 'గ్రహణం' సినిమాకి తొలిసారిగా కెమెరామన్‌గా చేయడం ... ఆ మధ్య చిల్డ్రన్ ఫిలిం 'లోటస్ పాండ్'తో దర్శకుడిగా మారడం ... ఏం చేసినా అన్నీ తెరవెనకే ఉండి చేశాను. ఇప్పుడు నా 'హ్యాపీ డేస్' పంచుకోడానికి మాత్రం ఇలా మీ ముందుకు వచ్చాను.

ఎంకిపెల్లి సుబ్బి చావుకు...





పాపార్జునరావు అనే ఆయన మా డ్రాయింగ్ టీచర్. తనకు ఫోటోగ్రఫీ హాబీ. స్కూల్లోనే ఒక డార్క్‌రూం కూడా ఏర్పాటు చేసుకున్నాడు. రకరకాల పక్షులను, ఉడతలను, పూలను, మేఘాలను, కృష్ణానదిని ... కంటికి ఏవి కనిపించినా వదలకుండా తన కెమెరాలో బంధించేవాడు. ఒకసారి రెండు పొటేళ్లు గాల్లో ఎగురుతూ ఢీ కొట్టుకునే ఫోటో తీయాలని నిశ్చయించుకుని, పొట్టేళ్లని వెతికి తెమ్మని మాకు పురమాయించాడు. ఇద్దరం వెళ్లి అతి కష్టం మీద ఒక గొర్రెల మందలో జొరబడి పొట్టేళ్ల కొమ్ముల్ని గట్టిగా పట్టుకుని ఈడ్చుకొచ్చాం. తెచ్చాం సరే, అవి రెండూ గాల్లోకి ఎగిరి ఒకదానికొకటి ఢీ కొట్టుకోడం ఎలా? ఎట్లయినా వాటిని గాల్లోకి ఎగిరించి ఢీ కొట్టించాలనే పట్టుదల మాది.

ఆలోచించి చించి వాటి తోకల్లేపి ముల్లు గుచ్చాం. మా సారువాడు అవి ఎప్పుడు గాల్లోకి లేచి ఢీ కొట్టుకుంటాయా అని ఊపిరి బిగబట్టి కెమెరాతో రెడీగా ఉన్నాడు. అవేమో ముల్లు దిగగానే బాధతో 'మే' అంటూ కొద్దిగా కదులుతున్నాయి తప్పించి గాల్లోకి ఎగరడం లేదు. మొదట్లో పిల్లకాయల ఆటలనుకుని సహకరించాయి గాని, తోకలేపి ముల్లు గుచ్చేసరికి గుర్రుమన్నాయ్. 'ఎక్కడ కుమ్మితే దిమ్మతిరిగి మనుషుల మైండ్ బ్లాక్ అవుద్దో' వాటికి బాగా తెలిసినట్టుంది. గురిచూసి గుప్పించి ఫెడేల్మనిపించి ఆ పట్టపగలే మా ఇద్దరికీ చుక్కలు చూపించి రెప్పపాటులో మాయమయ్యాయి. ఇంకేముంది? సీన్ కట్ చేస్తే - కెవ్వుకేక!

డాక్టరు కావాలనుకున్నా

నిజానికి పొట్టేళ్ల దెబ్బకు ఫోటోగ్రఫీపై ఏవగింపు కలగాలి కానీ రివర్స్‌గా కెమెరాపై మోజు పెరిగింది నాలో. చిత్రలేఖనానికీ, శిల్పకళకీ, ఫోటోగ్రఫీకీ అంతర్లీనంగా ఏదో అవినాభావసంబంధం ఉందనిపించేది. మా స్కూల్లో తెప్పించే హిందూ పేపర్‌లో ఎం.ఎఫ్. హుస్సేన్, జెమినీరాయ్, అర్పితా రాయ్



లాంటి చిత్రకారుల గురించి చదువుతున్నప్పుడు మాత్రం జీవితంలో ఏదో సాధించాలనే పట్టుదల అంతర్లీనంగా బలపడుతూ ఉండేది. పాలెం వెళ్లినప్పుడల్లా నా మిత్రుడు రాధాకృష్ణన్ (ఆనంద్, గోదావరి చిత్రాల మ్యూజిక్ ఫేం) కలిసేవాడు. ఇద్దరం ఒక ప్లేగ్రౌండులో కూర్చుని అప్పటివరకూ విడివిడిగా మేం కన్న కలలన్నీ ఒకదగ్గర పోగేసి చర్చించుకునేవాళ్లం.

మా మాటలు వినే మిగతా ఫ్రెండ్స్ మాకేదో పిచ్చి పట్టిందని ఎగతాళిగా నవ్వుకునేవాళ్లు. ఇంటర్మీడియట్ పాలెంలోనే చదివి డాక్టర్ అయిపోవాలని ఎం.సెట్. కూడా రాశాను. మెడిసిన్‌లో సీటు రాకపోవడంతో కర్నూల్ వెళ్లి సిల్వర్‌జూబ్లీ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలో చేరిపోయా. అక్కడ సినిమాలకు కొదవలేదు. సమయం దొరికితే చెక్కేసేవాళ్లం. ఒకసారి రెండో ఆట చూసి వచ్చి హాస్టల్ గేటు దూకబోతుంటే మా ప్రిన్స్‌పాల్ కాచుకుని ఉన్నాడు. నా లక్కేంటంటే ఆ మర్రోజే వాళ్ల అమ్మాయి పెళ్లి కాబట్టి రెండు చీవాట్లతో సరిపెట్టి వదిలేయడం.

నిజానికి పొట్టేళ్ల దెబ్బకు ఫోటోగ్రఫీపై ఏవగింపు కలగాలి కానీ రివర్స్‌గా కెమెరాపై మోజు పెరిగింది నాలో. చిత్రలేఖనానికీ, శిల్పకళకీ, ఫోటోగ్రఫీకీ అంతర్లీనంగా ఏదో అవినాభావసంబంధం ఉందనిపించేది. మా స్కూల్లో తెప్పించే హిందూ పేపర్‌లో ఎం.ఎఫ్. హుస్సేన్, జెమినీరాయ్, అర్పితా రాయ్ లాంటి చిత్రకారుల గురించి చదువుతున్నప్పుడు మాత్రం జీవితంలో ఏదో సాధించాలనే పట్టుదల అంతర్లీనంగా బలపడుతూ ఉండేది. పాలెం వెళ్లినప్పుడల్లా నా మిత్రుడు రాధాకృష్ణన్ (ఆనంద్, గోదావరి చిత్రాల మ్యూజిక్ ఫేం) కలిసేవాడు.

తెలుసుకోండి'లా'

వారసత్వ సర్టిఫికెట్ తీసుకోవడం ఎలా?

మా పెద్ద నాయన పెళ్లి చేసుకోలేదు. కాని అతను ప్రభుత్వ ఉద్యోగి, కొన్ని స్థిరాస్తులు సంపాదించాడు. మా నాయన చిన్నవాడు. వీళ్లు మొత్తం ముగ్గురు అన్నదమ్ములు. వారిలో పెద్ద నాయన పెళ్లి చేసుకోలేదు కాబట్టి అతనికి వారసత్వం లేదు. రెండో పెద్ద నాయన కూడా ప్రభుత్వ ఉద్యోగి ఆయనకు నలుగురు పిల్లలు. ఒక ఆడపిల్ల, ముగ్గురు మగ పిల్లలు. అందరికి పెళ్లిళ్లు అయి స్థిరపడ్డారు. మా నాయనకు ప్రభుత్వ ఉద్యోగం లేక చేతి పనిపై ఆధారపడి కష్టపడి మమ్ములను చదివించాడు. నాయనకు ఇద్దరము కొడుకులము నేను పెద్దవాడిని నాకు ఎలాంటి ఉద్యోగం లేదు. మా పెద్ద నాయన చనిపోయి దాదాపు సంవత్సరం కావస్తోంది. కాని మాకు మాత్రం ఈ మధ్య కాలంలో తెలిసింది. వెంటనే నును మా నాయనను తీసుకొని మా పెద్ద నాయన చేసే ఆఫీసుకు వెళ్లి విచారిస్తే నిజంగానే చనిపోయినట్లు నిర్ధారణ జరిగింది. వెంటనే పై అధికారులను కలిసి పూర్తి వివరాలు చెప్పి నాకు మా పెద్ద నాయన ఉద్యోగం ఇవ్వగలరని దరఖాస్తు చేశాను. అప్పుడు ఆ అధికారులు మా దరఖాస్తు చదివి మీ పెద్దనాయన మీకు రాసిన పత్రం ఏమైనా వుందా? లేదంటే కోర్టు నుండి వారసత్వ సర్టిఫికెట్ తెస్తే దానిని బట్టి విచారణ జరిపి చర్య తీసుకోగలమని చెప్పారు. కాని ఉద్యోగం ఇస్తామని ఖచ్చితంగా చెప్పడం లేదు. ఇప్పుడు నేను వారసత్వ సర్టిఫికెట్ పొందాలంటే ఏమి చేయాలి. అదేవిధంగా మా పెద్ద నాయన ఉద్యోగంతో పాటు అతని వారసునిగా ఏమి చేయవలెను.



– సాంబశివరావు, తెనాలి

మీ పెద్ద నాయన ఎలా, ఎక్కడ చనిపోయినది చెప్పలేదు, అదేవిధంగా మీ పెద్ద నాయనతో పాటు ఎక్కువ ఎవరు ఉండేవాళ్లు, మిమ్మల్ని దత్తత తీసుకున్నట్లు ఏమైనా ఆధారాలు ఉన్నాయా చెప్పలేదు. ఒకవేళ దత్తత తీసుకున్నా... మీపై ఏమైనా వీలునామా, ఇతర పత్రాలు రాసి ఇచ్చారా చెప్పలేదు. ఆధారాలు ఏవీ లేకుండా మీకు ఎలాంటి హక్కు సంక్రమించదు. ఇక వారసత్వ సర్టిఫికెట్ గురించి చెప్పాలంటే కోర్టు ద్వారా మీరు ఆ సర్టిఫికెట్ పొందవచ్చు. అయితే ఖర్చుతో పాటు చాలా కాలం మీరు వేచి చూడాల్సి రావచ్చు. ఎందుకంటే ఈ మధ్య కాలంలో విల్లు లేకుండా చనిపోయిన వారసులకు చనిపోయిన వ్యక్తి ఉద్యోగం కాని, స్థిర ఆస్తులు గాని కోర్టు ఇచ్చిన వారసత్వ సర్టిఫికెట్ ద్వారా హక్కు పొందే అధికారం లేదని సుప్రీ కోర్టు తెల్చింది. అలా కోర్టు ఇచ్చిన వారసత్వ సర్టిఫికెట్ ద్వారా మీ పెద్ద నాయనకు రావలసి బాకి ఏమైనా ఉన్నచో వసూలు చేసుకొనవచ్చును. ఆ సొమ్మును వారసుల అందరికి పంచాల్సిందే. కాని ఆ ధృవపత్రాల వల్ల బంధుత్వం రుజువైనట్లు కాదు అని చిత్తారంజన్ సింగ్ అనే ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడి విషయంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. పైగా వారసత్వ సర్టిఫికెట్ గురించి మీ పెద్ద నాయన చనిపోయిన ప్రాంత పరిధి సివిల్ కోర్టులో గాని లేక పెద్ద నాయన స్థిరాస్తుల పరిధి సివిల్ కోర్టులో గాని దావా వేయవచ్చు దాని కోర్టు ఫీజు ఆస్తుల మొత్తం విలువపై కట్టవలెను. అదే విధంగా ఒక దినపత్రిక ద్వారా ప్రకటన చేయవలెను. అలా ఖర్చు పెట్టినా పెద్దగా ఫలితం లేదు.

★★★

మా తల్లిదండ్రులకు మేము నలుగురు ఆడపిల్లలం, నలుగురు మగ పిల్లలం, మా నాయనకు ఇద్దరు భార్యలు పెద్ద భార్యకు ఇద్దరు ఆడపిల్లలు. పెద్ద భార్య చనిపోయింది. ఆ తర్వాత భార్యకు ఇద్దరం ఆడపిల్లలం, వీరిలో నేను చిన్నదానిని, నలుగురు మగ పిల్లలు. వాళ్లు అందరు నాకన్న పెద్దవాళ్లు. మా తండ్రి వడ్రంగి పని చేసి కొన్ని భూములు, ఇల్లు సంపాదించాడు. కొంత ఆస్తి మా నాయన తండ్రిది. మా నాయన చనిపోయాడు. మా అమ్మ మాత్రమే ఉన్నది. మా అన్నలు ఆస్తి పంపకాలు చే సుకొంటున్నారు. మా ముగ్గురు అక్కలు మా వద్ద మా తమ్ముళ్లు మమ్ములను మంచిగానే చూసుకుంటున్నారు. మాకు ఎలాంటి బేధాభిప్రాయం లేదు. కావున నీవు కూడా జోక్యం చేసుకోవద్దు అలా చేస్తే ముందు ముందు మనలను దగ్గరకు రానివ్వరు. కావున వద్దు అని చెబుతున్నారు. కాని నా భర్త మాత్రం ఎందుకు తీసుకోవద్దని ఒత్తిడి చేస్తున్నారు. వీటన్నిని దృష్టిలో పెట్టుకుని ముందు ముందు జరగబోయే పరిణామాలపై న్యాయ సలహా ఇవ్వగలరు.

– సత్య స్వరూప, కొతకోట, మహబూబ్‌నగర్ జిల్లా

మీరు రాసిందంతా బాగానే ఉన్నది. కాని మీది వివాహం ప్రేమ వివాహమా? లేక పెద్దవాళ్లు చేసినదా చెప్పలేదు. అదే విధంగా మీ పెళ్లి తేది చెప్పలేదు. మీ భర్త ఏమి పని చేయస్తున్నారో చెప్పలేదు. ఏదేమైనా మీ నలుగురు అన్నలతోపాటు మీకు ఆస్తిలో సమాన వాటా వస్తుంది. కాని మీతోపాటు మీ ముగ్గురి అక్కలకు కూడా సమానా వాటా హక్కు ఉంటుంది. అప్పుడు మీ నాయన సంపాదించిన ఆస్తిలో మీ అమ్మగారికి ఒక వాట ఇచ్చి మిగతా వాటా ఎనిమిది మందికి సమానమైన వాటా లుగా వచ్చును. దీనికి మీరు మీ దగ్గరలో సివిల్ కోర్టులో పార్టిషన్ దావా వేసినచో తప్పక మీ వాటా 1/9 కింద వచ్చును. కాని మీ ముగ్గురు అక్కలు చెప్పినట్లు మీ అన్నయ్య మిమ్ములు మంచిగా చుసుకొనుచున్నప్పుడు మీరు వారిపై ఒత్తిడి పెట్టి మీ వాటా తీసుకుంటే తిరిగి మీపై ఉన్న ప్రేమ, విరక్తిగా మారుతుంది. అప్పుడు మీ అన్నయ్యలతో మీ అక్కలు కూడా మీతో అంత ప్రేమగా ఉండకపోవచ్చును. ఒకరకంగా చెప్పాలంటే ప్రేమతో ఏమైనా సాధించవచ్చును. కానీ బలవంతంగా కొంత మేరకు సంపాధించగలం. కాని సంతోషంగా అందరితో కలిసి ఉండలేం అని చెప్పవచ్చు. అలా అని మీ వాటా అడగవద్దని నేను చెప్పలేను. న్యాయపరంగా ఆ హక్కు కూడా మీకు వుంది. అది మీ సొంత నిర్ణయంపై ఆధారపడి ఉంది. కాకపోతే ఒక్క విషయం మీ భర్త మీపై చేస్తున్న ఒత్తిడి గూర్చి మీ అక్కలతో, అన్నలతో చర్చిస్తే పరిష్కారం తప్పక దొరుకుతుంది. అలా కూడా మీకు న్యాయం జరగవచ్చు.

తూర్పు-పడమర

ఫ్లోరింగ్ ఎలా ఉండాలి?

ప్ర: పడమర హద్దుమీద ఇళ్ళు కట్టుకోవచ్చా?

(విశాల్–వరంగల్)

జ: శాస్త్రప్రకారం పడమరవైపు, దక్షిణంవైపు హద్దు చేసుకొని కట్టుకునే అవకాశం ఉంది. కాని చుట్టు ప్రదక్షిణం రావాల్సిన అవసరం అనేదే మొదటి విధానం. కొన్నిచోట్ల స్థలం లేకపోయినప్పుడు స్థలం కుదరనప్పుడు పశ్చిమాన్ని హద్దు చేసి ఇళ్ళు నిర్మిస్తూ ఉంటారు. ఇవన్నీ ప్రత్యామ్నాయ మార్గాలు.

ఐతే పడమర వీధి వచ్చినప్పుడు తప్పనిసరిగా స్థలాన్ని పడమరవైపు రెండు ఫీట్లు అయినా వదిలి గృహాన్ని నిర్మించడం మంచి పద్ధతి. విధిలేదు పక్కవారి ఇళ్ళు ఉన్నాయి అనుకున్నప్పుడు మనం హద్దు చేసుకొని నిర్మించుకుంటే దోషం లేదు. ఐతే పక్కవారి స్థలంగాని, ఇళ్ళుగాని మన ఇంటికన్నా చాలా లోతులో ఇళ్ళు నిర్మించబడి ఉంది అన్నప్పుడు పశ్చిమం హద్దు పనికిరాదు. ఆ రకంగా తెలిసిన వారిచేత చూపించుకొని నిర్మాణానికి సిద్ధం కండి.

అమ్మ, నాన్నలు, మిగతా పెద్దవాళ్లు పాత ఇంటిలో ఉంటున్నప్పుడు వాళ్లతో కూడుకున్న బాంధవ్యాల ద్వారాకూడా ఆ పాతం ఇంటి దోశాల ప్రభావం ఆ కుటుంబ సభ్యులందరి పైనా పడుతూనే ఉంటుంది.
కాబట్టి గృహాలు తమవితవుతో అనుబంధాలు కలిగి ఉన్నప్పుడు వాటిని మనం ఏదో రకంగా వినియోగిస్తున్నప్పుడు ఆయా గృహాల వాస్తు దోషాలు సవరించుకోవడమే సత్ఫలితాలను ఇస్తుంది.

ప్ర: ఇంట్లో ఫ్లోరింగ్ ఎలా ఉండాలి?

(కృష్ణ – హయత్‌నగర్)

జ: ఫ్లోరింగ్ విషయంలో రెండు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. అవి వేసేటటువంటి ఎత్తుపల్లాలు, అవి ఉండేటటువంటి రంగు. చాలా చోట్ల అనేక రకాలైనటువంటి మచ్చలతో కూడుకున్నటువంటి ఫ్లోరింగ్‌ని డార్క్ కలర్ ఫ్లోరింగ్స్‌ని వాడుతూ ఉంటారు.

వాస్తుపరంగా నైరుతి పడకగదిలో నీరు ఈశాన్యం గుండా వెళ్ళేటట్టుగా లేదా ఉత్తరం వైపు వెళ్ళేటట్టుగా, తూర్పు వెళ్ళేటట్టుగా ఫ్లోరింగ్‌ని కొద్ది వాలుతో ఏర్పాటు చేసుకోవడం ప్రధాన విషయం.

అలాగే మనం జీవితకాలం ఉండే ఆ ఫ్లోరింగ్‌ని చాలా ఉత్సాహంతో కూడుకున్న రంగులతో ఫేర్ కలర్స్‌తో ఏర్పాటు చేసుకోవలసిన అవస రంకూడా ఉంది. డార్క్ కలర్స్, మనసుపైన చీకటి పొరల్ని కమ్మే మచ్చలతో కూడు కున్న వాటిని వేసుకోకుండా ప్రశాంత భావాలను వ్యక్తపరిచే ఫ్లోరింగ్స్‌ని మనం ఏర్పాటు చేసుకోవాలి.



మనకు తెలియకుండానే మనం ఏర్పాటు చేసుకునే పరిసరాలు మన కోపం పైన, జలసిపైన అవి ప్రభావాన్ని కలిగిస్తూ ఉంటాయి. కాబట్టి ఇంటిలోపలి గోడలకి, ఇంటిలోకి ఫ్లోరింగ్‌కి చాలా ప్రాధాన్యతనిచ్చి మనం జాగ్రత్తలు తీసుకోవాలి. అనేక రకాలైన భావావేశాలతో మనం గృహంలో సంచరిస్తాం కాబట్టి ఆ సమయాల్లో అదుపుతప్పకుండా వ్యవహ రించేటువంటి లక్షణానికి ఈ ఫ్లోరింగ్ చాలా ప్రధా నంగా పనిచేస్తు ఉం టుంది. మీకు నచ్చిన మీరు ఎంపిక చేసుకున్న ఫేర్ కలర్స్‌ని వాడుకుంటే మంచిది.

ప్ర: పాత ఇంటి వాస్తు ప్రభావం ఉంటుందా?

(ప్రార్థన– పోచంపల్లి)

జ: తప్పకుండా ఉంటుంది. పాత ఇంటి ప్రభావం, ఆ పాతఇంటితో ఉన్న సంబంధాలను బట్టి కొంత మేరకు ఆ సంబంధం ఉంటుంది. ఉన్నఇల్లు వాస్తుకు ఉన్నా కూడా దోషాలతో కూడుకున్న ఇంటితో సంబంధం పూర్తిగా తెగతెంపులు కాన్నప్పుడు సెలవుల్లోనూ, ఆయా పండగ వేళల్లోనూ కుటుంబంతో కలిసి ఆ పాత ఇంటితో అనుబంధాన్ని కలిగి ఉన్నప్పుడు ఆ చోట కొన్ని రోజులు గడిపి వస్తున్నప్పుడు ఆ పాత ఇంటి దోశాల ప్రభావం తప్పకుండా ఉంటుంది.

అలాగే అమ్మ, నాన్నలు, మిగతా పెద్దవాళ్లు పాత ఇంటిలో ఉంటున్నప్పుడు వాళ్లతో కూడుకున్న బాంధవ్యాల ద్వారాకూడా ఆ పాతం ఇంటి దోశాల ప్రభావం ఆ కుటుంబ సభ్యులందరి పైనా పడుతూనే ఉంటుంది.

కాబట్టి గృహాలు తమవితవుతో అనుబంధాలు కలిగి ఉన్నప్పుడు వాటిని మనం ఏదో రకంగా వినియోగిస్తున్నప్పుడు ఆయా గృహాల వాస్తు దోషాలు సవరించుకోవడమే సత్ఫలితాలను ఇస్తుంది.

అంతా నిన్ను అవమానిస్తున్నప్పుడు, వినయంగా వుండడం మంచిది కాదు. కానీ అందరూ నిన్ను ప్రశంసిస్తూన్నప్పుడు వినయంగా వుండడం మాత్రం చాలా అరుదయిన విషయం. -సెయింట్ బెర్నార్డ్



రీసెంట్‌గా రిలీజ్ అయిన 'యే దిల్ హై ముష్కిల్' మూవీకి ఈ నోట్ల రద్దుతో లింక్ పెడతున్న ఓ వీడియో.. ఇప్పుడు వైరల్ అయిపోతోంది. నిజానికి నోట్ల రద్దు వ్యవహారంతో.. ఈ సినిమా నష్టపోయింది అతి స్వల్పమే కానీ.. ఈ మూవీ స్టోరీకి.. సినిమాలో ఉన్న నటులకు ఆ వీడియోలో లింక్ పెట్టారు. రణబీర్ కపూర్ కరెన్సీ కోసం ఇబ్బంది పడుతున్న కామన్ మ్యాన్ అయితే.. యంగ్ బ్యూటీ అనుష్క శర్మను పాత వెయ్యి రూపాయల నోటుగాను.. సీనియర్ సుందరాంగి ఐశ్వర్యారాయ్‌ను కొత్త 2 వేల రూపాయల నోటుగాను అభివర్ణించారు.



అనుష్క పాతనోటు-ఐష్ కొత్తనోటు

ఐదొందలు.. వెయ్యి రూపాయల నోట్ల రద్దు వ్యవహారం చిలికి చిలికి గాలివానగా మారుతున్న సంగతి చూస్తూనే ఉన్నాం. ఈ ఎపిసోడ్ పై ఎవరి వాదనలు వారికున్నాయి. మోడీ చేసిన పని కరెక్టే అని కొందరు.. అతి పెద్ద తప్పు అని మరికొందరు వాదించుకుంటూ ఉన్నారు. ఆన్ లైన్ లో ఈ రచ్చ బాగా ఎక్కువగా కనిపిస్తోంది కానీ.. కొందరు మాత్రం క్రియేటివిటీతో చంపేస్తున్నారు. రీసెంట్‌గా రిలీజ్ అయిన 'యే దిల్ హై ముష్కిల్' మూవీకి ఈ నోట్ల రద్దుతో లింక్ పెడతున్న ఓ వీడియో.. ఇప్పుడు వైరల్ అయిపోతోంది. నిజానికి నోట్ల రద్దు వ్యవహారంతో.. ఈ సినిమా నష్టపోయింది అతి స్వల్పమే కానీ.. ఈ మూవీ స్టోరీకి.. సినిమాలో ఉన్న నటులకు ఆ వీడియోలో లింక్ పెట్టారు. రణబీర్ కపూర్ కరెన్సీ కోసం ఇబ్బంది పడుతున్న కామన్ మ్యాన్ అయితే.. యంగ్ బ్యూటీ అనుష్క శర్మను పాత వెయ్యి రూపాయల నోటుగాను.. సీనియర్ సుందరాంగి ఐశ్వర్యారాయ్ ను కొత్త 2వేల రూపాయల నోటుగాను అభివర్ణించారు.

ఎంజాయ్ చేస్తున్న పబ్లిక్:

పాత నోటు(అనుష్క)తో ఇబ్బంది పడుతుండగా సడెన్‌గా బ్యాన్ విధించడం.. అదే సమయంలో కొత్త నోటు(ఐశ్వర్య) అందుబాటులోకి వచ్చి ప్రేమను పంచుతోందంటూ.. కామన్ మ్యాన్ సమస్యను.. సినిమాటిక్‌గా భలే కన్వర్ట్ చేశారు. పాత నోటు మార్చడం అంటే చిన్న విషయం కాదు.. చాలా కష్టం అని ఇప్పటికే జనాలకు అనుభవంలోకి వచ్చేసింది కదా.. అందుకే జనాలు ఈ వీడియోకు కనక్ట్ అయిపోయి తెగ ఎంజాయ్ చేసేస్తున్నారు.

అనుష్క శర్మ:

'జబ్ తక్ హై జాన్', 'రబ్ నే బనా ది జోడి' ఈ సినిమా పేర్లు చెబితే వెంటనే గుర్తొచ్చేది షారుఖ్ ఖాన్, అనుష్కశర్మ. వీరిద్దరూ మంచి స్నేహితులు కూడా. అనుష్క శర్మ మొదటి సారిగా బాలీవుడ్‌కు పరిచయమైంది రబ్ నే బనా ది జోడీ చిత్రంతోనే. అందులో షారుఖ్ హీరో. ఇటీవల బాలీవుడ్ హీరోయిన్ అనుష్క శర్మకు పాటా పాడాలనిపించిందట. పాపం వినేటోళ్లెవరూ దొరకలేదేమో.. తన పెంపుడు కుక్క ముందు పాడి వినిపించింది. యే దిల్ హై ముష్కిల్ సినిమాతో ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది అనుష్క. ఈ సినిమాలోని తనకిష్టమైన పాట బులెయాను పెట్ డాగ్ కు పాడి వినిపించింది. పైగా దాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టింది.,అనుష్క సరదాగా పాడిన ఈ పాట సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. కరణ్‌జోహార్ దర్శకత్వంలో రణ్‌బీర్‌కపూర్, ఐశ్వర్యరాయ్, అనుష్క శర్మ కాంబినేషన్‌లో తెరకెక్కిన యే దిల్ హై ముష్కిల్ గత నెల 28న విడుదలయింది. మంచి విజయాన్నే దక్కించుకుంది. నటి అనుష్క అంటే తనకు చాలా ఇష్టమని.. ఐ లవ్ హర్ అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చింది. ఇంతకీ.. అనుష్క అంటే.. అనుష్క శర్మ. బాలీవుడ్‌లో ఆమె నటించిన సినిమా 'ఎన్ హెచ్ 10'. ఇందులో అనుష్క అద్భుతమైన నటనను కనబర్చింది. దాన్ని చూసి త్రిష దంగైపోయింది. ఇటువంటి పాత్ర చేయాలని అనుకుంది. చాలా బోల్డ్‌గా వుండే ఆ పాత్రంటే తనకిష్టమని త్రిష చెబుతోంది.

ఇప్పటికే ఆ పాత్రను తమిళంలో త్రిష చేత చేయించడానికి ప్రముఖ నిర్మాత, దర్శకులు ప్లాన్ చేశారు. త్వరలో ఫైనల్ చేయనుంది. కాగా, బాలీవుడ్ నేటివిటీ నుంచి తమిళ నేటివిటీకి కొన్ని మార్పులు చేయాలని అనుకుంటున్నారు. 'నేను చేసిన ధర్మయోగి చిత్రం తర్వాత ప్రేక్షకులు వినూత్న పాత్రను నా నుంచి కోరుకుంటున్నారు. అందుకే ఈ చిత్రాన్ని చేయడానికి సిద్ధమయ్యాయని చెబుతోంది.





ఐశ్వర్యారాయ్:

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై అందాల రాశి ఐశ్వర్యారాయ్ ప్రశంసలు కురిపించారు. సోషల్ మీడియాలో సినీ ప్రముఖులు యాక్టివ్‌గా ఉంటారు. అయితే ఐశ్వర్యరాయ్ మాత్రం సాధ్యమైనంత వరకు కామెంట్ చేయడాన్ని ఇష్టపడరు. కానీ ప్రధాని మోడీ నోట్ల రద్దు విషయమై తీసుకున్న నిర్ణయంపై ఐష్ స్పందించారు. ఓ సిటిజెన్‌గా మోడీ నల్లధనాన్ని నిర్మూలించడానికి తీసుకున్న నిర్ణయాన్ని గౌరవిస్తానని చెప్పారు. సమాజంలో ఏ విషయంలోనైనా ఒక్కసారిగా మార్పొస్తే దానికి ప్రజలు వెంటనే అలవాటు పడరు. కాస్త ఇబ్బందిగా భావిస్తారు. అదే ఓ చర్య కారణంగా ముమ్ముందు దేశంలో మార్పు వస్తుందన్న విషయాన్ని ప్రజలు గుర్తిస్తే ఎలాంటి సమస్య ఉండదని ఐశ్వర్యారాయ్ వెల్లడించారు.

ఇదిలా ఉంటే.. రూ.500, వెయ్యి నోట్లను రద్దు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం నేపథ్యంలో.. నల్ల కుబేరులు ధనం దాచుకునేందుకు ప్రధాని ప్రారంభించిన జన్‌ధన్ ఖాతాలు బాగా ఉపయోగపడుతున్నారని తెలిసింది.

మాజీ విశ్వసుందరి ఐశ్వర్యారాయ్ రాజకీయాల్లోకి వస్తున్నారా?. మీడియాలో అయితే దీనికి సంబంధించి జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే ఓ మీడియా ఇంటర్వ్యూలో ఇదే విషయంపై పట్టి పట్టి అడిగినా ఆమె మాత్రం స్పష్టమైన సమాధానం ఇవ్వకపోవటం పలు అనుమానాలకు తావిస్తోంది. దీంతో ఐశ్వర్యారాయ్ ఇప్పుడు కాకపోయినా భవిష్యత్ లో రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. మరో విశేషం ఏమిటంటే ఆమె ప్రధాని నరేంద్రమోడీపై ప్రశంసల వర్షం కురిపించారు. దేశం కోసం మోదీ ఎంతో కష్టపడుతున్నారని, ప్రధాని పదవి నిర్వర్తించడం అంత సులువైన విషయం కాదని ఆమె పేర్కొన్నారు. ఓ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. దేశం, దేశ ప్రజల మేలు కోసం ప్రధాని కష్టపడుతున్నారని పేర్కొంది. వచ్చే ఏడాది ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మీరు రాజకీయ రంగ ప్రవేశం చేసే అవకాశముందా? అన్న ప్రశ్నకు ఐశ్వర్య రాయ్ నేరుగా సమాధానమివ్వలేదు. ప్రస్తుతం ఓ మంచి తల్లిగా, కూతురిగా, భార్య, బాధ్యతాయుతమైన పౌరురాలిగా తాను విభిన్నమైన పాత్రలు పోషిస్తు బిజీగా ఉన్నానని, తన వృత్తి పట్ల తనకు సంతృప్తి ఉందని ఆమె పేర్కొంది. రాజకీయాల్లోకి వస్తారా? రారా? అన్న ప్రశ్నకు ఆమె కచ్చితంగా సమాధానం మాత్రం ఇవ్వలేదు. తాను ఏమీ చెప్పలేనని, తన రాజకీయ ఎంట్రీపై సాధ్యాసాధ్యాలను చెప్పలేనని తెలిపింది.

పరిపాలించడంకన్నా, ఒకరికి విధేయుడుగా వుండటమే అన్ని విధాల ఉత్తమం. -థామస్ ఎ.కెంపిస్



పరమ పద సోపానాలు
పంచారామ క్షేత్రాలు

పరమశివుడికి ప్రీతికరమైన మాసం కార్తీకం. ఈ నెలలో శైవ క్షేత్రాలను సందర్శిస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఆధ్యాత్మికత పరిఢవిల్లే కార్తీకంలో ముక్కంటి ఆలయాలన్నీ కిక్కిరిసి ఉంటాయి. ఇక తెలుగునాట ఆ శశిధరుడు వెలసిన దివ్యక్షేత్రాలు ఎన్నెన్నో ఉన్నాయి. అందులో ప్రముఖమైనవి పంచారామాలు. పంచాక్షరికి నిలయాలైన పంచారామ క్షేత్రాలను దర్శించుకుందాం. ఆంధ్ర ప్రదేశ్‌లో 5 శివక్షేత్రాలు పంచారామాలుగా ప్రసిద్ధం. సుబ్రహ్మణ్యస్వామి తారకాసురుని సంహరించినప్పుడు ఆ రాక్షసుని గొంతులోని శివలింగము ముక్కలై 5 ప్రదేశములలో పడినదని, ఆ 5 క్షేత్రములే పంచారామములని పౌరాణిక కథనం.

శ్రీనాధుడు (క్రీశ 14 నుండి 15వ శతాబ్దము) రచించిన బీమేశ్వర పురాణములో ఈ పంచారామముల ఉత్పత్తిని గురించి ఒక కథ ఇలా ఉంది. క్షీరసాగర మథనంలో వెలువడిన అమృతాన్ని మహావిష్ణువు మోహినీ రూపము ధరించి సురాసురులకు పంచుచుండగా, పంపకంలో అన్యాయం జరిగిందని అసంతృప్తి చెందిన రాక్షసులు త్రిపురనుల, నాధుల నేత్రత్వములో తీవ్రమైన జపతపములను ఆచరించగా శివుడు మెచ్చి, వారికి వరములిచ్చాడు. కొత్తగా సంపాదించిన శక్తితో రాక్షసులు దేవతలను అనేక బాధలకు గురిచేయడంతో వారు మహదేవుని శరణువేడుకున్నారు. దేవతల మొర ఆలకించిన శివుడు దేవతల మీద జాలిపడి తన పాశుపతంతో రాక్షసులనూ వారి రాజ్యాన్ని కూడా బూడిద గావించాడు. శివుని ఈ రుద్రరూపమే త్రిపురాంతకుడుగా ప్రసిద్ధికెక్కినది. ఈ దేవాసుర యుద్ధంలో త్రిపురాసురులు పూజచేసిన ఒక పెద్ద లింగము మాత్రము చెక్కుచెదరలేదు. దీనినే మహదేవుడు ఐదు ముక్కలుగా ఛేదించి ఐదు వేరు వేరు ప్రదేశములందు ప్రతిష్ఠించుటకు గాను పంచిపెట్టడం జరిగింది. లింగ ప్రతిష్ఠ చేసిన ఈ ఐదు ప్రదేశములే పంచారామములుగా ప్రసిద్ధికెక్కినవి.

తారకాసుర ఘట్టం:

స్కాంద పురాణంలోని తారాకాసుర వధా ఘట్టం ఈ పంచారామాల పుట్టుక గురించి మరొకలా తెలియజేస్తోంది. హిరణ్యకశపుని కుమారుడు నీముచి. నీముచి కొడుకు తారకాసురుడనే రాక్షసుడు. అతడు పరమేశ్వరుడి గురించి ఘోర తపస్సు చేసి ఆయన ఆత్మలింగాన్ని వరంగా పొందుతాడు. అంతే కాకుండా ఒక అర్భకుడి (బాలుడి) చేతిలో తప్ప ఇతరులెవ్వరి వల్లా తనకు మరణం లేకుండా ఉండేలా వరం పొందుతాడు. బాలకులు తననేం చేయగలరని ఆ దానవుడి ధీమా! సహజంగానే వరగర్వితుడైన ఆ రాక్షసుడు దేవతల్ని బాధించడమూ, వారతనిని గెలవలేకపోవటము జరిగిన పరిస్థితిలో అమిత పరాక్రమశీలీ, పరమేశ్వర రక్షితుడూ అయిన తారకుడిని సామాన్య బాలకులేవ్వరూ గెలవడం అసాధ్యని గుర్తించి దేవతలు పార్వతీ పరమేశరుల్ని తమకొక అపూర్వ శక్తిమంతుడైన బాలుడ్ని ప్రసాదించమని ప్రార్ధించారు. దేవతల కోరిక నెరవేరింది. శివ బాలుడు – కుమారస్వామి ఉదయించాడు. ఆయన దేవతలకు సేనానిగా నిలిచి తారకాసురుని సంహరించాడు.

శివాత్మజో యదా దేవాః భవిష్యతి మహాద్యుతిః
యుద్ధే పునస్తారకంచ వధిష్యతి మహబలః

తారకాసురుడు నేల కూలడంతో అతనియందున్న ఆత్మలింగం ఐదు ముక్కలైంది. దేవతలు ఆ ఐదింటిని ఐదు చోట్ల ప్రతిష్ఠించారు. అవే పంచారామ క్షేత్రాలు.

ద్రాక్షారామము (ద్రాక్షారామము, తూగో జిల్లా) – భీమేశ్వరుడు
కుమారారామము (సామర్లకోట, తూగో జిల్లా) – భీమేశ్వరుడు
క్షీరారామము (పాలకోల్లు, పగో జిల్లా) – రామలింగేశ్వరుడు
భీమారామము (భీమవరం, పగో జిల్లా) – సోమేశ్వరుడు
అమరారామము (అమరావతి, గుంటూరు జి) – అమరేశ్వరుడు

ఇవన్నీ దేవతలు ప్రతిష్ఠించినవేనని స్థలపురాణం చెపుతోంది.

ఆత్మలింగం ఆనవాళ్లు:

పంచారామ క్షేత్రాల స్థల పురాణం స్కందపురాణంలో కనిపిస్తుంది. పూర్వం తారకాసురుడనే రాక్షసుడు పరమేశ్వరుడి గురించి ఘోర తపస్సు చేసి.. ఆత్మలింగాన్ని సంపాదిస్తాడు. వరగర్వంతో ముల్లోకాలనూ పీడిస్తుంటాడు. తారాకాసురుడి నుంచి విముక్తి ప్రసాదించాలని దేవతలంతా విష్ణుమూర్తిని ప్రార్థించగా, శివపార్వతుల కుమారుని చేతుల్లో తారాకాసురుడు మరణిస్తాడని చెబుతాడు. శివపార్వతుల సంతానమైన కుమారస్వామి తారకాసురుడిపైకి యుద్ధానికి వెళ్తాడు. ఆ అసురుడి కంఠంలో కొలువై ఉన్న ఆత్మలింగాన్ని ఛేదిస్తాడు. ఈ క్రమంలో ఆత్మలింగం ఐదు ముక్కలుగా ఐదు ప్రదేశాల్లో పడుతుంది. దేవతలు వాటిని ఆయా ప్రాంతాలలో ప్రతిష్ఠించారు. ఈ ఐదు ప్రాంతాలనే పంచారామలుగా పిలుస్తున్నారు.

ఎలా వెళ్లాలి..

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రముఖ పట్టణాల నుంచి పంచారామాలకు బస్సు సౌకర్యం ఉంది. పంచారామ క్షేత్రాలను సులభంగా దర్శించుకోవాలంటే ముందుగా రాజమండ్ర లేదా కాకినాడ చేరుకుంటే సరిపోతుంది. అక్కడి నుంచి బస్సులోగాని, ప్రైవేట్ వాహనాల్లో గాని అమరావతి మినహా మిగిలిన నాలుగు క్షేత్రాలు దర్శించుకోవచ్చు. తిరుగు ప్రయాణంలో విజయవాడ చేరుకుని అమరావతి దర్శించుకుంటే సరిపోతుంది.

ఎంతెంత దూరం:

ద్రాక్షారామం.. రాజమండ్రి నుంచి 44 కి.మీ, కాకినాడ నుంచి 34 కి.మీ దూరంలో ఉంటుంది. ద్రాక్షారామం నుంచి క్షీరారామానికి (పాలకొల్లు) 73 కి.మీ దూరం. విజయవాడ నుంచి 130 కి.మీల దూరం. క్షీరారామం నుంచి సోమారామం (గునుపూడి) 23 కి.మీల దూరంలో ఉంటుంది. ద్రాక్షారామం నుంచి 108 కి.మీల దూరం. సోమారామం నుంచి కుమారారామానికి (సామర్లకోట) దూరం 120 కి.మీ. ద్రాక్షారామం నుంచి 43 కిలోమీటర్లు, రాజమండ్రి నుంచి 50 కి.మీ దూరంలో ఈ క్షేత్రం ఉంటుంది. గుంటూరు నుంచి అమరావతికి దూరం 32 కి.మీ. విజయవాడ నుంచి 40 కి.మీ దూరంలో ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్‌లోని ఉభయ గోదావరి, గుంటూరు జిల్లాల్లో ఈ పంచారామ క్షేత్రాలు వెలిశాయి. ద్రాక్షారామం, అమరారామం, క్షీరారామం, సోమారామం, కుమారారామం ఈ ఐదు దివ్యక్షేత్రాలు పంచారామాలుగా వెలిశాయి. పౌరాణిక ప్రాముఖ్యం ఉన్న ఈ పుణ్యధామాలకు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నుంచి బస్సు సౌకర్యం ఉంది. శివతత్వానికి ఆలవాలంగా విలసిల్లే ఈ క్షేత్రాలకు సకుటుంబంగా వెళ్తే ఆధ్యాత్మిక ఆనందం కలగడంతో పాటు మంచి విహార యాత్రగానూ మిగిలిపోతుంది.

ద్రాక్షారామం:

పంచారామాలలో మొదటిదిగా, త్రిలింగ క్షేత్రాలలో ఒకటిగా విలసిల్లుతున్న పవిత్ర క్షేత్రం ద్రాక్షారామం. ఇది తూర్పుగోదావరి జిల్లాలోని రామచంద్రాపురంలో ఉంది. ఇక్కడ స్వామివారిని భీమేశ్వరుడిగా కొలుస్తారు. ఈ ఆలయంలో మహాలింగం ఎత్తు సుమారు 60 అడుగులు. గర్భాలయం రెండు అంతస్తులుగా ఉంటుంది. మహాలింగానికి అర్చకులు పైఅంతస్తు నుంచి అభిషేకాదులు నిర్వహిస్తారు. ఇక్కడి శివలింగం సగం నలుపు, సగం తెలుపు వర్ణంలో ఉంటుంది.

దక్ష ప్రజాపతి యజ్ఞం నిర్వహించిన ప్రదేశం కావడంతో దీనికి ద్రాక్షారామం పేరు వచ్చిందని చెబుతుంటారు. ద్రాక్షారామం పార్వతీదేవి జన్మస్థలమని భక్తులు విశ్వసిస్తారు. ఇక్కడ అమ్మవారు శ్రీచక్రస్థిత వ రా ణి క్యాం బ దే వి గా విరాజిల్లుతోంది. అష్టాదశ శక్తిపీఠాలలో ఇదీ ఒకటి. ఈ ఆలయ నిర్మాణం మహోన్నతంగా ఉంటుంది. దీనిని చాళుక్యరాజైన భీముడు నిర్మించాడని చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తుంది. సప్తమహర్షులు అఖండ గోదావరిని ఏడు పాయలుగా విభజించిన చోటిది. గలగల పారే గోదావరి భక్తులకు అలౌకిక ఆనందాన్ని కలిగిస్తుంది.

అమరారామం

పంచారామాలలో అమరావతి రెండవది. ఇది గుంటూరు జిల్లాలో కృష్ణానది తీరంలో ఉంది. నవ్యాంధ్రకు భవ్యరాజధానిగా నిర్మితమవుతున్న అమరావతికి పౌరాణిక, చారిత్రక ప్రాశస్త్యం ఉంది. ఇక్కడ స్వామివారు అమరేశ్వరుడిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. అమరేశ్వర లింగం ఎత్తు 35 అడుగులు. గర్భాలయంలో 15 అడుగుల లింగం కనిపిస్తుంది. మిగతా 20 అడుగులు భూమిలోపల ఉందని చెబుతారు. ఈ లింగాన్ని దేవతల రాజయిన ఇంద్రుడు ప్రతిష్ఠించాడని స్థలపురాణం. అందుకే ఈ క్షేత్రానికి అమరావతి అనే పేరు వచ్చిందంటారు.

ఆంధ్రుల తొలి రాజధానిగా కూడా అమరావతి ఘన చరిత్రను కలిగి ఉంది. అమరావతి కేంద్రంగా శాతవాహనుల రాజ్యపాలన సాగింది. అపురూప శిల్ప సంపదకు నెలవైన ఈ క్షేత్రం తర్వాతి కాలంలో బౌద్ధారామంగా భాసిల్లింది. సుమారు రెండువేల సంవత్సరాల కిందటి ఆనవాళ్లు నేటికీ ఇక్కడ చూడవచ్చు. అమరావతి దర్శనం ఆధ్యాత్మిక, వైజ్ఞానిక విహారయాత్రగా నిలిచిపోతుంది.

కుమారస్వామి పార్వతీదేవిని ప్రార్థించాడు. ఈ తారకాసురుని గెలిచే మార్గం సూచించి దేవతలను రక్షించే అవకాశం ఇవ్వు తల్లి అన్నాడు. పార్వతీదేవి– కుమారా తారకాసురుని మెడలోవున్న ఆత్మలింగం ఛేదించటమే నీకు తరుణోపాయం అంది. అపచారం తల్లీ! ప్రపంచాన్ని శాశించే ఈశ్వరుడి రూపమైన ఆత్మలింగాన్ని నేనెలా ఛిన్నాభిన్నం చేయను? ఏమిటి నాకీ పరీక్ష? అని దుఃఖించాడు. అప్పుడు ఈశ్వరుడు ధైర్యం చెప్పాడు. ఆత్మలింగం ఎంతో శక్తివంతమైనది. అలాంటిది తారకాసురుడు వంటి దుర్మార్గులచెంత వుండటం మంచిది కాదు. దానిని అతని నుంచి విడదీస్తేగానీ అతనిని వధించలేవు. ఆత్మలింగాన్నెలా ఛేదించను అని దిగులుచెందకు. అది ఛిన్నాభిన్నమైనా ఒక్కొక్క భాగం మళ్లీ లింగరూపం పొందుతుందని అభయం ఇచ్చారు. అలా పార్వతీపరమేశ్వరులు ధైర్య వచనాలు చెప్పాక కుమారస్వామి తన శక్తివంతమైన శూలం విసిరాడు. అది తారకాసురుని ఆయుధాలన్నింటిని ధ్వంసం చేసి అతని రక్షణ కవచాన్ని నాశనం చేసింది. అతని మెడలో వున్న అమృాఎతలింగం పగలగొట్టాడు. అది ఐదు భాగాలైంది. అలా పగిలిన అమృతలింగం శిరస్సు భాగం భీమవరంలోను, మెడ భాగం పాలకొల్లులోను, హృదయ భాగం అమరావతిలోను, నాభినుంచి మోకాలి కిందవరకూ ద్రాక్షారామంలోనూ మోకాలి కింది భాగం సామర్లకోటలోనూ పడ్డాయి.

క్షీరారామం:

క్షీరారామం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఉంది. ఈ క్షేత్రం నరసాపురానికి సమీపంలో ఉంటుంది. ఇక్కడి మహాలింగాన్ని త్రేతాయుగంలో సీతారాములు ప్రతిష్ఠించారని చెబుతారు. ఈ శివలింగం పాలవలె శ్వేత వర్ణంలో కనిపిస్తుంటుంది. లింగం పైభాగం మొనదేలి ఉండటం వలన స్వామివారిని కొప్పు రామలింగేశ్వరుడు అని కూడా పిలుస్తారు. ఇక్కడ స్వామివారు ఈశాన్య ముఖస్వరూపుడుగా దర్శనమిస్తాడు.

క్షీరారామానికి ఆ పేరు రావడం వెనుక ఓ పౌరాణిక గాథ ప్రచారంలో ఉంది. కౌశిక ముని కుమారుడు ఉపమన్యుడు శివుడిని నిత్యాభిషేకానికి కావాల్సిన క్షీరాన్ని కోరాడట. పరమేశ్వరుడు స్వయంగా క్షీరపుష్కరిణిని అనుగ్రహించి క్షీర సముద్రం నుంచి పుష్కరిణికి పాలు స్రవించేలా చేశాడట. అలా ఈ క్షేత్రం క్షీరారామంగా పేరొందింది. కాలక్రమంలో పాలకొల్లుగా మారింది. ఇక్కడ 9 అంతస్తులతో నిర్మించిన 125 అడుగుల ఆలయ గోపురం అపురూప శిల్పసంపదతో విశేషంగా ఆకట్టుకుంటుంది. చాళుక్య రాజులు ఈ ఆలయాన్ని నిర్మించారు.

సోమారామం:

పంచారామాల్లో సోమారామం నాల్గవది. పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి రెండు కిలోమీటర్ల దూరంలోని గునుపూడిలో ఉంటుంది. ఇక్కడి స్వామివారిని ఉమాసోమేశ్వరునిగా పిలుస్తారు. ఈ శివలింగానికి ఓ ప్రత్యేకత ఉంది. మామూలు రోజుల్లో శ్వేతవర్ణంలో కనిపించే శివలింగం అమావాస్య నాటికి గోధుమరంగులోకి మారుతుంది. తిరిగి పౌర్ణమి వచ్చేనాటికి ధవళకాంతులీనుతుంది. సోమేశ్వర లింగాన్ని చంద్రుడు ప్రతిష్ఠించడం మూలానే ఇలాంటి ప్రత్యేకత సంతరించుకుందని చెబుతుంటారు. సోముడు ప్రతిష్ఠించిన లింగం ఉండటం చేత ఈ క్షేత్రానికి సోమారామం అన్న పేరు స్థిరపడింది.

కుమారారామం:

పంచారామాల్లో చివరిది కుమారారామం. ఈ దివ్యక్షేత్రం తూర్పుగోదావరి జిల్లాలోని సామర్లకోటకు కిలోమీటరు దూరంలో ఉంది. ఇక్కడి శివలింగాన్ని కుమారస్వామి ప్రతిష్ఠించడం వల్ల ఈ క్షేత్రానికి కుమారరామం అన్న పేరు వచ్చింది. 14 అడుగుల ఎత్తున్న భీమేశ్వరలింగం భక్తులకు దర్శనమిస్తుంది. రెండతస్తుల మంటపం గల గర్భాలయం ప్రత్యేక ఆకర్షణగా చెప్పుకోవచ్చు. ఇక్కడ అమ్మవారు బాలాత్రిపురసుందరిగా పూజలు అందుకుంటోంది. కుమారారామం పరిసరాలు పచ్చటి ప్రకృతికి ఆలవాలంగా అలరిస్తాయి. ఈ పట్టణానికి చాళుక్య భీమవరం అన్న పేరు కూడా ఉంది. పూర్వం చాళుక్య రాజు భీముడు ఈ పట్టణాన్ని నిర్మించి, రాజధానిగా చేసుకుని పాలించాడని చారిత్రక ఆధారాలున్నాయి. సామర్లకోటకు 14 కిలోమీటర్ల దూరంలో శక్తిపీఠమైన పిఠాపురం ఉంది.

పంచారామాలు పరసౌఖ్య నిలయాలు: ద్రాక్షారామం, అమరారామం, కుమారరామం, భీమారామం, క్షీరారామం అనే ఐదు పుణ్యక్షేత్రాలని కలిపి పంచారామాలు అంటారు. ఈ పంచారామ క్షేత్రాలని ఒకేరోజు దర్శిస్తే శ్రేష్టమని చెప్తారు.

తారకాసురుడు అనే రాక్షసుడు అత్యంత శివభక్తుడు. అతను శివుని కోసం ఘోర తపస్సు చేసాడు. అతని భక్తికి మెచ్చిన శివుడు అతని ముందు ప్రత్యక్షమై నీకేం వరం కావాలో కోరుకో అన్నాడు. శివుడు ఎల్లప్పుడూ తన హృదయంలో కొలువై వుండేలా తనకో ఆత్మలింగమివ్వమని కోరాడు అతను. క్షీరసాగర మధనంలో సముద్ర గర్భంనుంచి ఒక ఆత్మలింగం ఆవిర్భవిస్తుందని, అది ఆత్మలింగంగా అతన్ని చేరుతుందని వరమిచ్చాడు పరమశివుడు. దేవుడు వరమిచ్చినట్టుగానే దేవతలు, అసురులు కలిపి చేసిన క్షీరసాగర మధనంలో ఉద్భవించిన ఆత్మలింగం తారకాసురుని చేరింది. తారకాసురుడు ఆ ఆత్మలింగాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించి తన మెడలో ధరించాడు. వెంటనే అతనికి అపారమైన శక్తులు కలిగాయి. ఆ శక్తులతో ధీరుడైన తారకాసురుడు దేవతలను హింసించసాగాడు.



PANCHAARAMA LINGAAS



DRAKSHARAMA BHEEMESHWAR
KUMARARAMA BHEEMESHWAR
SOMARAMA SOMESHWAR
KSHEERARAMA SRI RAMESHWAR
AMARARAMA AMARESHWAR









వింతలు- విడ్డూరాలు



మిక్కీమౌస్, మిన్నీమౌస్ పాత్రలకు తమ గొంతు అరువిచ్చిన డబ్బింగ్ కళాకారులిద్దరూ నిజజీవితంలోనూ పెళ్లిచేసుకున్నారు.

సూర్యుణ్ణి చుట్టొచ్చే క్రమంలో భూమి రోజుకు 15లక్షల మైళ్లు ప్రయాణిస్తుంది.





మగవాళ్లను Dude అంటే ఆడవాళ్లను Dudine అనాలట!




మరుగుజ్జు పిల్లి



ప్రపంచవ్యాప్తంగా ఉన్న 5 కోట్ల పిల్లుల్లో ఫిజ్‌గర్ల్ అనే పిల్లి మరుగుజ్జు పిల్లి. అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉంది. ఇది కేవలం ఆరు అంగుళాల పొడవు. రెండు కిలోల బరువుంటుంది. గిన్నీస్ రికార్డులో స్థానం సంపాదించుకుంది. ఈ పిల్లి జాతిని ముంచికిన్ క్యాట్ అంటారు.

Dwarf Cat - మరుగుజ్జు పిల్లి


బ్రాచియోసారస్ డైనో ఏకంగా 17 ఆఫ్రికా ఏనుగులంత బరువు ఉండేది!





జ్ఞానేంద్రియాల్లో చెవులు చాలా చురుగ్గా పనిచేస్తాయి. 0.05 సెకనులో శబ్దాన్ని గ్రహించగలవు.

Ears are more sensitive among all the Sense-organs





భూమి ఒక్క పౌండు ఆహారాన్ని అందించడానికి వంద పౌండ్ల వర్షపు నీటిని తీసుకుంటుంది.



డిస్నీ వాళ్లు తీసిన సినిమాల్లో ఇంతవరకూ సృష్టించిన యువరాణి పాత్రల సంఖ్య 9. వాటి పేర్లు వరసగా... జాస్మిన్, స్నోవైట్, ఫా ములాన్, అరోరా, సిండ్రెల్లా, పోకహోంటాస్, టియానా, బెల్లే, ఏరియల్.



ప్రతీ ఏడాది చిన్నవీ, పెద్దవీ కలిపి మొత్తం

50,00,000

భూకంపాలు ఎక్కడో అక్కడ పుడుతుంటాయి!

గ్రీన్ అనకొండ పెద్ద జంతువును వేటాడి తిన్నాక దాదాపు నెలరోజులు ఆహారం తీసుకోదు!



తనకి తాను యజమాని కాలేని మనిషి ఎన్నటికీ స్వతంత్రుడు కాలేడు - ఎపిక్టిటస్

కథ

శరణాగతుడు

వేంపల్లి గంగాధర్

అప్పుడప్పుడే తెల్లార్తా వుండాది. ఎండాకాలం.

ఒంటెద్దు బండి ఎర్రమట్టి దావ నుంచి తార్రోడ్డు పైకెక్కింది. ఇరుసుకు కందెన పూయక పోవడంతో కిర్రుకిర్రుమనే శబ్దం వస్తాంది. చెక్కర ఫ్యాక్టరీకి పోను బండికి చెరకెత్తుకొని పల్లెకాన్నుంచి కోళ్లు కూస్తాండేటప్పుడు బయలుదేరినాడు మున్నెయ్య.

కొంతసేపటి తర్వాత బండి ఎగువ వీరాపురం వంక దాటుకుంది. సన్నటి ఎండ మొదలైంది. అట్టే ఎండ సెగైంది... అగ్గి కురుస్తాంది. సెగగాలి కొడ్తావుండాది. ప్లాస్టిక్ బాటిల్లోని నీళ్లు తృప్తిగా తాగినాడు. గిట్టల చప్పుడుతో బండి భారంగా ముందుకు సాగుతూనే వుండాది. మునెయ్యకు దిగాలుగా వుంది. బండిలోని చెరకు గుర్తుకొచ్చినప్పుడు బాధ తగుల్లావుంది. అట్నే బండి తోలుకుంటా మధ్యాహ్నానికి చెక్కర ఫ్యాక్టరీకి చేరుకున్నాడు.

యాడన్న కొంతసేపు నిమ్మళంగా కూలబడదామన్నా పచ్చని మాను యాడుంది? దానికి నీడ యాడుంది? థూ... మనిషి జన్మ తిట్టుకన్నాడు మునెయ్య. ఎండ కురిసిపెడ్తాంది. చమటకు లోపలి బనీను కూడా తడిసి ముద్దైపోయింది.

ఇట్టే రోజులు గడ్సిపోతా వుండాయి. ఓ రోజు టెలిగ్రాం కాయితం ఒకటి వచ్చింది. మునెయ్యకు గుండెలదిరినాయి. తీరా జూస్తే అదా తనని 'ఆదర్శ చెరకు రైతు' గా ఎంపికజేసినట్లు హైద్రాబాదు కాన్నుంచి వచ్చింది. పేపరోళ్లు వచ్చి ఫొటోలు తీసకపోయి వేసినారు. వూర్లో వాళ్లందరూ మెచ్చుకుండిరి. ఆఖరికి శాలవా కప్పినారు. చెక్క ముక్కకు రంగులేసి చేతిలో పెట్టినారు.
చెరకు పంట పెరిగే కొద్దీ అప్పులు కూడా పెరుగుతూ వస్తాండాయి. యూరియా అప్పు తెచ్చుకున్నడు. నత్రజని అప్పు తెచ్చుకున్నాడు. తెగులు అల్లుకుంటే రసాయనాలు అప్పు తెచ్చుకొని వదిలిచ్చినాడు. పంట కోసమే తాను పుట్టినట్టు కుటుంబాన్ని, వాళ్ల తిండి తిప్పల్ని గాలికొదిలేసినాడు. పంటను మంచి ధరకు అమ్ముకోవాల, కష్టాల నుంచి గట్టెక్కాల. ఇదే ఆరాటం. బతుకు పోరాటం. పంటను కోసే కాలం వచ్చింది. కటింగ్ పర్మిట్ కావాల. ఎవరిస్తారు? ఫ్యాక్టరీ వాళ్లు ఎవరు పలుకుతా వుండారు? యంత్రాలు సిద్ధం కాలేదని వద్దన్నారు. పాత బకాయలే చెల్లించలేని స్థితిలో వుండామని మరోకరు సెలవిచ్చారు. కోసిన పంటను బండికెత్తుకొని చెక్కర ఫ్యాక్టరీ దగ్గరకు కూలబడినాడు.... తిట్టుకుంటా !

తీరా ఫ్యాక్టరీ కాడికి వచ్చినాంక అసలు సంగతి తెల్సింది. ఫ్యాక్టరీలో క్రషింగ్ ఆపినారని ! ఏమైందో తెల్సుకుందామంటే అక్కడ జవాబిచ్చేటోళ్ల ఎవరుండారు? మిషన్లలో ఏవో సమస్యలొచ్చినాయని కొందరు, బకాయిలు రైతులకు చెల్లించలేదని ఇంకొందరు, డైరక్టర్ బదిలీ అయినాడని ఏవో తిక్క జవాబులు చెప్పుకుంటా వుండారు.

పుండు మీద కారం చల్లినట్లు నాలుగేళ్లన్నుంచి నష్టాలతో నడుస్తాండే చెక్కర ఫ్యాక్టరీ. ఇంగ ఎవరైనా సేసేదేముండాది? ఫ్యాక్టరీవోళ్లు ఎప్పుడు పిలిస్తే అప్పుడు లోపలికి పోయేందుకు తనకలాడ్తా ఫ్యాక్టరీ గేటు బయటే పంటను తీసుకొచ్చిన రైతులంతా పడిగాపులు కాస్తాండరు. ఒంటెద్దు బండిలో ఎండసెగకు వాడిపోతాండే చెరకును చూస్తే ప్రాణం నలిగిపోతాంది. చెరకుకు ఎండ తగిలితే నీరు ఆవిరైతాది. బరువుండదు. దంటులాగా తయారైతాది. బరువుల్యాకుంటే పంట ధర పలకదు.... భార్య లక్ష్మమ్మ అప్పుడే జెప్పింది. తానే మాట పట్టించుకోలేదు. అందుకే యిప్పుడీ కష్టాలన్నీ.

సామీ... చెరకు పంటను నమ్ముకొని మనం బాగు పడలేం. సుట్టుపక్క పొలాల్లోని పెద్ద రెడ్లు ఆకుతోటలు సేసుకుంటాండరు. మనం కూడా ఈ చెక్కర ఫ్యాక్టరీని నమ్ముకోకుండా ఆకు తోటలు వేసుకుంటే నాలుగు రూకలొస్తాయి. ఇంట్లో ఎదిగిన కూతురుండాది. అన్నీ కుదిరితే ఈసారన్నీ ఆయమ్మికి పెండ్లి పెట్టుకుందాం, అని రోజుకు నాల్గుసార్లు జోరీగలాగా భార్య లక్ష్మమ్మ పోరు పెట్టినా మునెయ్య వినలేదు. లక్ష్మమ్మ ఆ తరువాత మునెయ్యకు జెప్పడం మానుకుంది.

నాయనా వెంకటయ్య సచ్చి పోయినాంక ముగ్గురు బిడ్డలకు భూమి వాటాజేసి పంపించినాడు. నడిమి కొడుకు మునెయ్యకు నాలుగు ఎకరాల భూమి వచ్చింది. పెద్దోడు, చిన్నోడు ఇద్దరూ వూర్లోని పెద్ద రెడ్లకు తమ వాటా భూమిని తాకట్టు పెట్టుకొని టౌన్లోకు జేరుకున్నారు. గడువు తీరని భూమిని రెడ్లకే తక్కువ ధరకు అమ్ముకున్నారు.రోడ్డుకు జేరుకున్నారు. గడువు తీరని భూమిని రెడ్లకే తక్కువ ధరకు అమ్ముకున్నారు.రోడ్డుకు వారగా తన వాటాను కష్టమో, నష్టమో మునెయ్య పంటలేసుకుంటా వూర్లోనే వుండిపోయినాడు. రేత్రి, పగలు తోటకు కాపలా కాస్తాడు. నీళ్లు పారపెట్టుకుంటాడు. పంట వేసినాంక ఓతూరి చెక్కర ఫ్యాక్టరీ కాన్నుంచి ఫీల్డ్ ఆఫీసర్లొచ్చారు. చెరకు పంట సంరక్షణ గురించి సూచనలు, సలహాలిచ్చారు. తమ ఫ్యాక్టరీకే మొత్తం చెరకు అమ్మాలని ఒప్పందం సేసుకున్నారు. తాము నమ్మకంగా దేనికైనా వెనుక వుంటామని భద్రమైన భరోసా ఇచ్చినారు మునెయ్య భుజం తడ్తా.

మునెయ్యకు సంబరం అంతా ఇంతా కాలేదు. వాళ్లు అలా తన పంటను పొగడ్తాంటే ఉప్పొంగిపోయినాడు. వాళ్లందర్నీ తోటలోని మోటారు షెడ్డు కాడ కానుకసెట్టు నీడలో నులకమంచం వంచి కూర్చోబెట్టి తను సైకిలెక్కినాడు. వూర్లోకి గసపెడ్తా తొక్కుతా వచ్చి కూల్‌డ్రింక్స్ మోసుకొని పోయినాడు. వాళ్లు వద్దు వద్దంటానే నిమ్మళంగా తాగి ఖాళీ బాటిల్స్ అక్కడేసి వెళ్లోస్తామంటూ బయలుదేరినారు. వాళ్లు వచ్చిన దారినే వెళ్లిపోగానే పచ్చగా ఎదిగి, గాలికి ఒయ్యారాలు పోతాండే పంటను నిండుగా సూసూకున్నాడు మునెయ్య. ప్రాణానికి హాయిగా వుండాది.

చెక్కర ఫ్యాక్టరీ వాళ్లు యింత భరోసా యిస్తారని తాను కలలో కూడా అనుకోలేదు. చెరకు పండించే రైతులంటే వాళ్లకెంత ఆత్మీయత, అభిమానం.... కాకుంటే తనలాంటి మధ్యతరగతి రైతును ఆదరించాల్సిన అవసరం ఏముండాది? చెరకు కోత సమయానికి ఫ్యాక్టరీ వాళ్లకు కాకితో కబురంపితే చాలు... వాళ్లే బయటి కూలోళ్లను తీసుకొచ్చి కోతలు కోయిస్తారు. ఆ తరువాత కోసిన పంటను ఫ్యాక్టరీకి మోసుకెళ్లడానికి వాహనాలు కూడా సమకూర్చుతారు. అంతా ఉచితం. చెరకు రైతు నమ్మకంగా చెరకు పంట వేసుకుంటే చాలు. ఈ తర్వాత అన్ని ఖర్చులు ఫ్యాక్టరీ వాళ్లే చెల్లించి దగ్గరుండి మరీ సూసుకుంటారు.

కరెంటొచ్చింది. 'హమ్మయ్య!' అని వూపిరి పీల్చుకున్నాడు మునెయ్య. ఇది ఎప్పుడొస్తుందో, ఎప్పుడు పోతుందో తెల్సి సావడం లేదు. ఒక వారం ఉదయం షిఫ్ట్ అని తెల్లారుజామున నాల్గింటికి కరెంటు ఇడుస్తాడు. అట్టనే మొన్న కరెంటు తీగలు సూస్కొక అంకన్నగాడు రామిరెడ్డి తోటకాన్నుంచి వచ్చేటప్పుడు కరెంటు తగులుకొని గిలగిలలాడ్తా ప్రాణాలిడ్చినాడు.

టార్చిలైటేసి మోటరేసినాడు. నీళ్లుపారబెట్టినాడు తోటకు. మట్టి తడుస్తాండే వాసన. తన కష్టాలన్నీ ఈసారి గట్టెక్కుతాయనే నమ్మకం కల్గింది. తన దగ్గరి చుట్టం, వూర్లో బంకు పెట్టుకొని వ్యాపారం చేస్కునే ఈశ్వరయ్య కాడ తీసుకున్న ఇరవై వేలు కూడా తీర్చిపారేయవచ్చు. రెండ్రూపాయల ధర్మవడ్డీకే వాడప్పిచ్చింది. కొంత సేతిలో లక్కపడి నిలదొక్కుంటే అప్పు తేర్చేయాలి.

టౌన్లో ఎరువుల వ్యాపారి పదమేశం దగ్గర కొనుకొచ్చిన ఎరువులను డబ్బు ఇవ్వాల్సి వుంది. వూర్లోని తిమ్మారెడ్డి మాట సాయం చేయడంతో ఎరువులు అప్పు పుట్టినాయి. లేకుంటే పెద్ద సావచ్చి పడేది. తన పొలానికి కుడివైపు, ఎడమవైపులా వుండే భూమిని తన అన్నతమ్ముల కాన్నుంచి కొనింది తిమ్మారెడ్డే. మునెయ్యంటే ఆయనకు ఎంతిష్టమో... నీకెప్పుడు లెక్కదుడ్లు కావాలన్నా నా కాడికిరా తీసకపో.... అని ప్రేమ కురిపిస్తా వుంటాడు. మునెయ్యకూ తెలుసు ఎప్పుడో ఓసారి ఈ భూమిని తిమ్మారెడ్డికి అమ్మకో క తప్పదని ! తిమ్మారెడ్డిని చూస్తే పంజా ఎత్తుకొని దెబ్బ కొట్టడానికి పూనుకొని వుండే పెద్దపులి ఆకారమే గుర్తుకొస్తాది. యింగ ఆయప్ప నవ్వు చూస్తే ఎలుగుబంటి వెంటపడినట్లుంటాది.

'అంత కోపమైతే ఎట్టాబ్బ...' అని కొందరంటండరు.
'మొగోడు.... మంచి పని జేసినాడు. పంట క్కాదు ఫ్యాక్టరీకి పెట్టాల మంట' అని ఇంకొందరు కవ్విస్తా వుండారు.
ఫ్యాక్టరీ ఆఫీసర్లు భయంతో బిక్కుబిక్కుమంటూ తలోదిక్కుకు ఉరికినారు.
మునెయ్య కాలిపోతాండే పంట దిక్కే చూస్తా వుండాడు. బిడ్డను సాకినట్లు సాకిన పంట, రాత్రీ పగలూ కాపలా కాచి కాపాడిన పంట. కళ్ల ముందు కాలిపోతా వుండాది. ఇంటికాడ కుటుంబం గుర్తుకొచ్చింది.

ఇట్టే రోజులు గడ్సిపోతా వుండాయి. ఓ రోజు టెలిగ్రాం కాయితం ఒకటి వచ్చింది. మునెయ్యకు గుండెలదిరినాయి. తీరా జూస్తే అదా

నాయనా వెంకటయ్య సచ్చి పోయినాంక ముగ్గురు బిడ్డలకు భూమి వాటాజేసి పంపించినాడు. నడిమి కొడుకు మునెయ్యకు నాలుగు ఎకరాల భూమి వచ్చింది. పెద్దోడు, చిన్నోడు ఇద్దరూ వూర్లోని పెద్ద రెడ్లకు తమ వాటా భూమిని తాకట్టు పెట్టుకొని టౌన్లోకు జేరుకున్నారు. గడువు తీరని భూమిని రెడ్లకే తక్కువ ధరకు అమ్ముకున్నారు.రోడ్డుకు జేరుకున్నారు. గడువు తీరని భూమిని రెడ్లకే తక్కువ ధరకు అమ్ముకున్నారు.రోడ్డుకు వారగా తన వాటాను కష్టమో, నష్టమో మునెయ్య పంటలేసుకుంటా వూర్లోనే వుండిపోయినాడు. రేత్రి, పగలు తోటకు కాపలా కాస్తాడు. నీళ్లు పారపెట్టుకుంటాడు. పంట వేసినాంక ఓతూరి చెక్కర ఫ్యాక్టరీ కాన్నుంచి ఫీల్డ్ ఆఫీసర్లొచ్చారు. చెరకు పంట సంరక్షణ గురించి సూచనలు, సలహాలిచ్చారు. తమ ఫ్యాక్టరీకే మొత్తం చెరకు అమ్మాలని ఒప్పందం సేసుకున్నారు. తాము నమ్మకంగా దేనికైనా వెనుక వుంటామని భద్రమైన భరోసా ఇచ్చినారు మునెయ్య భుజం తడ్తా.

తనని 'ఆదర్శ చెరకు రైతు' గా ఎంపికజేసినట్లు హైద్రాబాదు కాన్నుంచి వచ్చింది. పేపరోళ్లు వచ్చి ఫొటోలు తీసకపోయి వేసినారు. వూర్లో వాళ్లందరూ మెచ్చుకుండిరి. ఆఖరికి శాలవా కప్పినారు. చెక్క ముక్కకు రంగులేసి చేతిలో పెట్టినారు.

చెరకు పంట పెరిగే కొద్దీ అప్పులు కూడా పెరుగుతూ వస్తాండాయి. యూరియా అప్పు తెచ్చుకున్నడు. నత్రజని అప్పు తెచ్చుకున్నాడు. తెగులు అల్లుకుంటే రసాయనాలు అప్పు తెచ్చుకొని వదిలిచ్చినాడు. పంట కోసమే తాను పుట్టినట్టు కుటుంబాన్ని, వాళ్ల తిండి తిప్పల్ని గాలికొదిలేసినాడు. పంటను మంచి ధరకు అమ్ముకోవాల, కష్టాల నుంచి గట్టెక్కాల. ఇదే ఆరాటం. బతుకు పోరాటం. పంటను కోసే కాలం వచ్చింది. కటింగ్ పర్మిట్ కావాల. ఎవరిస్తారు? ఫ్యాక్టరీ వాళ్లు ఎవరు పలుకుతా వుండారు? యంత్రాలు సిద్ధం కాలేదని వద్దన్నారు. పాత బకాయలే చెల్లించలేని స్థితిలో వుండామని మరోకరు సెలవిచ్చారు. కోసిన పంటను బండికెత్తుకొని చెక్కర ఫ్యాక్టరీ దగ్గరకు కూలబడినాడు.... తిట్టుకుంటా !

ఆ రోజు ఎంత నమ్మకంగా మాయమాటలు చెప్పినారు. నమ్మించి గొంతు కోసినట్టు వుండాది పరిస్థితి. చెక్కర ఫ్యాక్టరీ ఆఫీసర్ల మాట అనుకుంటానే వళ్లంతా కంపరమెత్తినట్టు అయిపోతావుండాది. కోతలు ఉచితం, రవాణా ఉచితం అని ఎన్నెన్ని దొంగ మాటలు చెప్పినారు. పాపర్నా కొడుకులు... గుండె మండిపోతా వుండాది. తీరా పంట పండినాక కటింగ్ పర్మిషన్ గూడా యియ్యకుండా వేధిస్తా వుండారంటే వీళ్లనేమనాల?

చెక్కర ఫ్యాక్టరీ యిప్పట్లో మళ్లీ ప్రారంభమయ్యే పరిస్థితులు లేవంటా వుండారు. మునెయ్య ఒక అభిప్రాయానికి వచ్చినవాడిలా పైకి లేచినాడు. ఒంటెద్దుబండిలోని చెరకునంతా కిందకు తోసినాడు. అగ్గిపుల్ల గీసి మండిచ్చినాడు. పైన ఎండ...కింద సెగ... మంట ఎత్తుకుంది.

పంట కాలిపోతాంది.

పటపట... చిటపట... మంటూ పంట రగులుకుంటా వుంది. కల కాలిపోతావుంది. రైతులందరూ గుమిగూడినారు. నిర్ఘాంతపోయి చూస్తా వుండారు.

'అంత కోపమైతే ఎట్టాబ్బ...' అని కొందరంటండరు.


'మొగోడు.... మంచి పని జేసినాడు. పంటక్కాదు ఫ్యాక్టరీకి పెట్టాల మంట' అని ఇంకొందరు కవ్విస్తా వుండారు.

ఫ్యాక్టరీ ఆఫీసర్లు భయంతో బిక్కుబిక్కుమంటూ తలోదిక్కుకు ఉరికినారు. మునెయ్య కాలిపోతాండే పంట దిక్కే చూస్తా వుండాడు. బిడ్డను సాకినట్లు సాకిన పంట, రాత్రీ పగలూ కాపలా కాచి కాపాడిన పంట. కళ్లముందు కాలిపోతా వుండాది. ఇంటికాడ కుటుంబం గుర్తుకొచ్చింది. కన్నీళ్లు పొంగుకొచ్చాయి. 'థూ... మనిషి జన్మం' అని తిట్టుకుంటా గుండెలనిండా ఆవేదనతో ఒంటెద్దు బండిని వూరి దిక్కుకు నడవడం మొదలుపెట్టినాడు.

చివరాఖరి వరకు భరించి భరించి బద్దలైన అగ్ని పర్వతంలా, తిరుగుబాటు ప్రకటించిన శరణాగతుడిలా మునెయ్య గుండె రగిలిపోతానే వుంది. ఒంటెద్దు గిట్టల శబ్దం నిశ్శబ్దాన్ని ముక్కలు చేస్తోంది.

హృదయమే ఉత్తమ బోధకుడు. కాలమే ఉత్తమ గురువు. ప్రపంచమే ఉత్తమ గ్రంథం. భగవంతుడే ఉత్తమ స్నేహితుడు. -టాల్మడ్

సూర్య బుడత





ఒక్కొక్కదానికి ఖర్చు ఎంత?

రామయ్య రూ 4,25,320 ఇల్లు కట్టాడు. ఇంటి స్థలం ఖరీదు ఆ ఇంటి కైనా మొత్తం ఖర్చులో 43% సమానం. కరెంటు కి ఖర్చు ఇంటి కైనా మొత్తం ఖర్చులో 18%, నల్లాలకు ఖర్చు ఇంటి కైనా మొత్తం ఖర్చులో 9% మిగిలిన 30% ఇంటి కట్టుబడి కి ఖర్చు. అయితే స్థలం ఖరీదు, కరెంటుకి, నల్లాలకి, మరియు ఇంటి కట్టుబడి కి ఖర్చు ఎంత?

జవాబు: స్థలం ఖరీదు రూ. 182887.60, కరెంటు కి రూ. 76557.60,
నల్లాలకు రూ. 38278.80, ఇంటి కట్టుబడికి రూ. 127596.00

చామర్తి వెంకట రామ కృష్ణ
1-9-714 /-201
అడిక్మెట్, హైదరాబాద్ 500044


దారిని చూపండి




గిలిగింతలు పెడితే నవ్వెందుకు వస్తుంది?

మన శరీరంలో ఎన్నో అవయవాలు, అవ యవ భాగాలు ఉన్నా, అందులో కొన్ని చాలా సున్నితమైనవి వుంటాయి. ఆ భాగాల్లో ప్రాణప్రదమైనవి, జీవానికి చాలా విశిష్టమైన అంతర్భాగాలు ఉంటాయి. ఉదాహరణకు చంకల కింది భాగంలో ఉన్న ఉరఃపంజరం (Chest) చాలా ముఖ్యమైనది. ఎందుకంటే అందులోనే జీవానికి అతి ముఖ్యమైన ఊపిరితిత్తులు, గుండె లాంటి భాగాలు ఉంటాయి. అలాగే మెడ భాగంలో మెదడుకు, శరీ రానికి అనుసంధానమైన నాడులు, రక్తనాళాలు, శ్వాస నాళం, ఆహార వాహికలాంటి కీలక భాగాలు ఉంటాయి. ఇలాంటి ముఖ్యమైన అవయవాలుండే భాగాల్లో బయట నుంచి ఎలాంటి స్పర్శ, లేదా వత్తిడి కలిగినా దానికి వెంటనే స్పందించి, నిరోధించే వ్యవస్థ శరీరంలో ఉంటుంది. ఆయా భాగాల్లో నాడీతంత్రులు బాగా విస్తారంగా ఉంటాయి. అందువల్లనే ఇతరులు ముట్టుకోగానే కితకితల రూ పంలో మెదడుకు సందే శాలు అందుతాయి. ఆ స్పర్శ, ఒత్తిడులను నివారిం చేందుకు మెదడు మన శరీరాన్ని పురికొల్పుతుంది. అందువల్లనే మనం చటు క్కున నవ్వుతూ తప్పించు కోడానికి ప్రయత్నిస్తాం.

తేడాలు గుర్తించండి



రంగులు వేయండి



జీవితం బరువు బాధ్యతలను ఆనందంతో వహించడం నేర్చుకోవాలి. -శ్రీమద్భాగవతం





వాత్సాయన

బీర్జాల ప్రాముఖ్యత

పురుషాంగం వెనుక, తొడల మధ్య వేలాడుతూ కనిపిస్తాయి బీర్జాలు. స్క్రోటం అనబడే చర్మపు సంచిలో ఇవి అమరి వుంటాయి. ఇవి స్త్రీల ప్రత్యుత్పత్తి వ్యవస్థలో అండాశయాలు వంటివి. వీటిల్లోనే వీర్యం తయారవుతుంది. తయారయిన వీర్యం వాస్ డిఫెరాన్ అనే నాళం ద్వారా పురుషాంగానికి చేరుకుంటుంది. లైంగికోద్రేకం ఏర్పడినపుడు అంగం గట్టిపడి మైధునానికి పురిగొల్పుతుంది. మైధున సమయంలో కామోద్రిక్తత, ఉత్కంఠ మరింత తారాస్థాయికి చేరుకోవడం జరిగి, అప్పటికే పురుషాంగంలోకి చేరుకున్న వీర్యం స్త్రీ యోనిలోకి చిమ్మబడుతుంది.

హస్తప్రయోగం చేసుకునేటపుడు కూడా ఇదే విధంగా జరుగుతుంది. కొద్దిపాటి లైంగికాలోచనలు ఏర్పడగానే పురుషాంగంలోకి వీర్యం చేరుకోవడం జరుగుతుంది. అలా చేరుకున్న వీర్యం, పూర్వరతి సమయంలో స్రవించే ద్రవంతో బాటూ స్వల్ప మోతాదులో బయటకు విడుదల కావటం జరుగుతుంది. అందుచేతనే పూర్తిగా అంగప్రవేశం చేయకపోయినా, జననేంద్రియాల వద్ద ఏర్పడిన తడి లేదా స్ఖలనం వల్ల కూడా గర్భం వచ్చే అవకాశాలు వుంటాయి. పునరుత్పత్తికి అవసరమయ్యే వీర్యాన్ని తయారు చేసే బీర్జాలు, ఒకటి చిన్నదిగాను, మరొకటి పెద్దదిగాను వుంటుంది. అలాగే ఒకటి మరొకదానికన్నా కాస్త ఎక్కువ కిందికి వేలాడుతూ వుంటుంది. కొన్ని సందర్భాలలో ఒక బీర్జం కన్పించకపోవచ్చుకూడా. శరీరపు ఉష్ణోగ్రతను బట్టి ఇవి కిందికి వేలాడడం ఆధారపడి వుంటుంది. ఎక్కువ ఉష్ణోగ్రత వున్నపుడు, బీర్జాలలో ఉష్ణోగ్రత కూడా ఎక్కువ కాకుండా వుండడం కోసం ప్రకృతి సహజంగా, బీర్జాలు కిందికి వేలాడడమనే అలవాటును కలిగివుంటాయి. బీర్జాలలో తయారయ్యే వీర్యంలోని జీవకణాలు సజీవంగా వుండడానికి ఈ ఏర్పాటు ఎంతగానో తోడ్పడుతుంది. కాగా మైధున సమయంలో బీర్జాలు, ఎప్పటిలా కాక కొంచెం పైకి చేరుకున్నట్టుగా కన్పిస్తాయి. ఇది లైంగికంగా ఉద్రిక్తమవడాన్ని సూచిస్తుంది. బీర్జాలకు దెబ్బ తగిలినపుడు వాపు ఏర్పడుతుంది. ఒక్కోసారి బీర్జాలలో నీరు చేరుతుంది. దీనిని హైడ్రోజిల్ అంటారు. ఇతరత్రా ఏర్పడే శారీరక ఇబ్బందులలో హెర్నియా ఒకటి. బీర్జాల నివాసమయిన స్క్రోటం లోకి ఇతర కండర సముదాయం వచ్చి చేరడం. ఇది చాలా ప్రమాదకరం. ఇందుకు శస్త్రచికిత్స ఒకటే మార్గం!

మీ పురుషాంగం పరిమాణం ఎంత వుందో, మీ ఉత్తరంలో రాయలేదు. రతి చేయడానికి, స్త్రీని సంతృప్త పరచడానికి, స్తంభించిన అంగం రెండున్నర అంగుళాలు వుంటే చాలు. మీ భార్య నిరాశకు లోనుకావడానికి రెండు కారణాలు వుండవచ్చు. అందులో మొదటిది, రతి సరిగ్గా చేయకపోవడం. అందుకు అంగం చిన్నదికావడం కారణం కా దు. త్వరగా వీర్యాన్ని స్ఖలించడం, పూర్వరతి తగి నంతగా చేయకపోవడం, సరైన భంగిమను ఎంచు కోక పోవడం..వంటి అనేక కారణాలవల్ల ఆమె తృప్తి చెందక పోయుండవచ్చు. రెండోకార ణం, ఆమె వైఖరి. కొంతమంది స్త్రీలల్లో పొడ వయిన పురుషాంగం కనిపిస్తే కాని తృప్తి అనిపించదు. మీ విషయంలో రతిని సరి గ్గా చేయకపోవడం కారణమయినట్టయి తే, అందుకు తగిన పరిష్కార మార్గాల ను ఎంచుకోండి. శీఘ్రస్ఖలనాన్ని అరిక ట్టేందుకు అనేక వ్యాయామాలు వున్నా యి. అలాగే పూర్వ రతిని మరింత రసభ రితంగా కొనసాగించేందుకు కూడా మా ర్గాలున్నాయి. ఆమె వైఖరిలో లోపం కారణ మయినట్టయితే, మీరు ఆమెను కౌన్సిలింగ్‌కు తీసుకువెళ్లండి. ఆమెలో లైంగికభావనలు చోటుచేసు కున్న తొలిరోజుల్లో ఏర్పడిన అభిప్రాయాల మూ లంగా పొడవయిన పురుషాంగం వల్లనే భావ ప్రాప్తి కలుగుతుందనే దురాభిప్రాయం చో టు చేసుకుని వుండవచ్చు. ఈ దురాభిప్రా యాన్ని కౌన్సిలింగ్ ద్వారా పోగొట్టవచ్చు.

ఈ రకమయిన భావావేశాలకులోను కావడాన్ని సైకాలజి లో 'ఫెటిషిజం' అంటారు. స్త్రీలకు చెందిన వస్తువులతో లైం గికానందాన్ని పొందడం దీని లక్షణం. స్త్రీలు ఉపయోగించే ఉంగరం, మెడలో గొలుసు, చివరకు వారు వాడి వదిలిన ప్యాంటీలు వంటివి సేకరించి, లైంగికానందాన్ని పొందు తుంటారు. వాటిని చూడగానే ఈ అలవాటు వున్న వారిలో కామోద్రేకం కలుగుతుంది. ఆ మానసికస్థితి ఇంకా ఎక్కువ కాకమునుపే మీరు సెక్సాలజిస్టుని కలిస్తే మంచిది.

తూర్పు-పడమర

గోడల దోషాలు - ఫలితాలు

ఇంటికి సంబంధించిన దక్షిణ దిశలో గోడ వెలుపలికి వంగిపోయినట్లయితే వ్యాధులు, మృత్యువు వెన్నంటి ఉండగలవని వాస్తు శాస్త్రం వెల్లడిస్తోంది. పశ్చిమ దిశలో గోడ బయటకు వంగి ఉన్నా ధనహాని, చోరబాధ, ఉత్తరదిశలోకి వంగి ఉన్నట్లయితే యజమాని వ్యసన పరుడు కాగలడని వాస్తు నిపుణులు చెబుతున్నారు.

తూర్పుగోడ వెలుపలికి వంగినా రాజభయము కలుగునని వాస్తు తెలిపింది. ఇంటికి ఆగ్నేయమూలలో తూర్పు గోడ వెలుపలకు వంగి వున్నట్లైతే అగ్నిభయం, దక్షిణానికి వంగినట్లైతే ప్రాణ భయము కలుగునని వాస్తు శాస్త్రం తెలుపుతోంది. గృహానికి నైరుతి మూల దక్షిణగోడ బయటకి వంగినచో కలహాలు, ఆకస్మిక కోపాలు కలుగును, పడమరకు గోడ వంగినా యజమాని భార్యకు హాని కలుగునని వాస్తు తెలుపుతోంది.

తూర్పు సింహద్వారం – ఫలితాలు...

తూర్పు దిశలో సింహద్వారం నిర్మించుకొను గృహాన్ని 'పూర్వ సింహద్వార గృహం' అంటారు. ఇట్టి గృహానికి నాలుగుపక్కల ఖాళీ స్థలం వదలి నిర్మించుకొనుట యోగ్యమైనదని వాస్తు నిపుణులు తెలుపుతున్నారు. ఈ నాలుగు ప్రక్కల స్థలం వదలినప్పుడు దక్షిణ, పశ్చిమ దిశలలో కొద్ది స్థలాన్ని, తూర్పు, ఉత్తర దిశలలో అధిక స్థలాన్ని వదలి నిర్మించుకున్నట్లైతే అందులో నివసించువారికి శుభప్రదంగా ఉండగలదని వాస్తు నిపుణులు తెలుపుతున్నారు.

గృహము నందు పైకప్పు నుంచి నీరు నాలుగు ప్రక్కల స్థలమందు పడునట్లు తూర్పునకెక్కువ స్థలాన్ని వదిలి సింహద్వారం నిర్మించినట్లైతే సకల శుభములు ప్రాప్తించునని వాస్తు నిపుణులు తెలుపుతున్నారు. అట్టి గృహాలలో నివసించువారికి సకల సంపదలు లభించి తరతరాలుగా సుఖ సంతోషాలతో తులతూగగలరని వాస్తు శాస్త్రం పేర్కొంటోంది.

నాలుగు దిశలలో ఖాళీ స్థలాన్ని వదిలి గృహాన్ని నిర్మించినట్లయితే పై అంతస్థు నిర్మించుకొనుట చాలా మంచిదని వాస్తు చెబుతోంది. తూర్పు సింహద్వారముగా నిర్మించుకున్నట్లైతే నీటివాటం తూర్పు, ఉత్తరములకే ఉంచుకొనుట ఉత్తమమని వాస్తు తెలుపుతోంది. తూర్పు సింహద్వారము ఉంచిన ఇంటికి తూర్పు గోడను ఎనిమిది సమభాగాలుగా చేసి అందు ఆగ్నేయం నుంచి మూడు, నాలుగు, ఐదు భాగంలలో సింహద్వారాన్ని నిర్మించుకున్నట్లైతే మంచి ఫలితాలు చేకూరుతుందని వాస్తు శాస్త్రం తెలుపుతోంది.



సింహద్వార గేట్ల అమరిక...

ఆగ్నేయ స్థలంలో తూర్పు సింహద్వార గృహం కట్టడం శ్రేయస్కరం. కాబట్టి ప్రహరీ గేట్లు కూడా తూర్పు ఈశాన్యం, తూర్పు ఉచ్చంలో పెట్టుకోవడం మంచిది. దక్షిణ స్థలంలో గేటు దక్షిణ స్థలంలో నిర్మించిన గృహంలో దక్షిణం ఉచ్చం నుంచి దక్షిణ ఆగ్నేయం వరకు ఉన్న స్థలంలో సింహద్వారం ఎదురుగా గేటు పెట్టాలి. తూర్పు దిశన రెండు గేట్లు పెట్టాలను కుంటే తూర్పు ఈశాన్యంలో పెద్దగేటు, తూర్పు ఉచ్చంలో సింహద్వారం ఎదురుగా చిన్న గేటు, ఉత్తరం ఉచ్చంలో సింహద్వారం ఎదురుగా చిన్న గేటు పెట్టాలి.

నైరుతి స్థలంలో గేటు నైరుతిస్థలంలో నిర్మించిన గృహంలో దక్షిణ లేదా పశ్చిమ దిశలలో ఏదో ఒక దిశకు మాత్రమే సింహ ద్వారం, ఇతర వాస్తు విషయాలు దృష్టిలో పెట్టుకుని గేటు పెట్టాలి. దక్షిణం ఉచ్చం నుంచి దక్షిణ ఆగ్నేయం వరకు, పశ్చిమ ఉచ్చం నుంచి పశ్చిమ వాయువ్యంలో గేటు పెట్టాలి.

ఉత్తర దిశను ఉత్తర ఉచ్చం ఈశాన్యం వరకు, పశ్చిమ ఉచ్చం నుంచి పశ్చిమ వాయువ్యం వరకు ఎక్కడైనా సింహద్వారం ఎదురుగా గేటు పెట్టుకోవాలి. విశాలమైన ఆవరణ కలిగి రెండు గేట్లు పెట్టదలచినపుడు పశ్చిమ వాయువ్యంలో పెద్దగేటు, పశ్చిమ ఉచ్చంలో సింహద్వారం ఎదురుగా చిన్న గేటు పెట్టాలి.

అలాగే.. వాయువ్య స్థలంలో గేటు వాయువ్య స్థలంలో నిర్మించిన గృహంలో అవసరాన్ని, సింహద్వారాన్ని బట్టి రెండు వైపులకు లేదా కేవలం ఒకవైపుకు పెట్టుకోవచ్చు.

ఎవరయినా ఏ విధంగా ఆలోచిస్తారో, ఆ విధంగానే ప్రవర్తిస్తారు. -రామకృష్ణ పరమహంస

జాతకం

కన్యారాశి లక్షణాలు

కన్యారాశికి చెందినవారు మంచి స్వభావం కలిగి, ఆ స్వభావం చేత అధికారులను ఆకట్టుకుంటూవుంటా రు. వీరికి మలకోశానికి సంబంధించిన అనారోగ్యం మల బద్ధకం ఉంటుంది. నరాలు దుర్బలంగా వుంటాయి. వీరి కి శుక్రుడు అధికంగా మేలు చేస్తాడు. బుధుడు కూడా అనుకూల ఫలితాలను ఇస్తాడు.

వీరికి మేనమామ వలన మేలు చేకూరుతుంది. జ్యోతిష్య, గణిత, కావ్య, నర్తన, వైద్య, శిల్ప విషయాల పట్ల ఆసక్తి కలిగివుంటారు. జ్ఞాపక శక్తి అధికంగా ఉంటుంది. రచనా నైపుణ్యం, పాండిత్యం కలిగివుంటారు. గ్రంథ ప్రచురణ సామర్థ్యం కలిగివుంటారు. వీరికి బహుభాషా జ్ఞానానికి అవకాశమున్నది. వ్రాతయందు, చర్చలయందు నేర్పు కలిగివుంటారు. విషయాన్ని సంయుక్తికంగా నిరూపిస్తారు. ఇతరులు తమను గౌరవించుట పట్ల ఆసక్తి ఉనప్పటికీ... గౌరవిచకున్నా కూడా పరిగణించరు. మంచి వాక్చాతుర్యం కలిగివుంటారు.

వీరు ఒకదానికొకటి సంబంధం లేని పలు కార్యాలు సాగిస్తారు. అప్పులు చేయడంలో నేర్పు కలిగివుంటారు. అప్పు చేసి ఇల్లు కట్టి అందులో సుఖపడుచూ మెల్లగా అప్పులు తీర్చగలరు. జీవితంలో మార్పులు అధికంగా ఉంటాయి. అజీర్ణం, కడుపునొప్పి, చర్మవ్యా. దులు మొదలగు వానికి అవకాశము కలదు.

వీరికి లలిత కళల పట్ల అభిమానం ఎక్కువ. శాస్త్ర విజ్ఞానం విషయంలో నైపుణ్యం, సారస్వత విషయాల పట్ల సందేహ బుద్ధి అధికంగా ఉం టాయి. ఉదార స్వభావంతో ఇతరులకు ఉపకరిస్తారు. విశిష్టమైన ఘనకార్యాలను సాధించగలిగే సత్తా కలిగివుంటారు. నడకలో వేగం కలిగి వుంటారు. వీరు ఉన్న వయస్సుకంటే తక్కువగా కనిపిస్తారు. వీరు నమ్మిన పనిచేసేటప్పుడు ఇతరుల కష్టనష్టాలను గుర్తించరు. సుఖ జీవనం పట్ల ఆసక్తి ఉన్నా... ఆదర్శం కొరకు పాటుపడతారు. చాలామంది స్నేహితుల ను కలిగివుంటారు. ఎట్టి దుస్సాధ్యమైన కార్యాన్నైనా నేర్పుతో సాధిస్తారు.

మోసమన్న వీరికి గిట్టదు. మిత్రుల పట్ల ప్రేమ ఎక్కువ. ఇతరుల పట్ల జాలి కూడా ఎక్కువే. వీరికి కోపం గాని, ప్రేమ గాని ఎక్కువ స్థాయిలో ఉంటాయి... కానీ, ఎక్కువ కాలం ఉండవు. సహజ నియమాలను అను సరించి ప్రవ ర్తిస్తారు. విన యం అధికంగా ఉం టుంది. చొరవ అధికమే గాని, ప్రారంభం లో బిడియం ఉం టుంది.



ఇష్టమున్న విషయాలను కూడా ఇష్టం లేనట్లు వాదిస్తారు. నటనా నైపు ణ్యం, అనుకరణం, హాస్య కౌశలం అధి కంగా ఉంటాయి. వీరికి ఉన్న సామర్థ్యముకంటే అధికమైన గుర్తింపు పొందగలరు. చిన్నతనమున ఆరోగ్య లోపానికి అవకాశమున్నది. వీరికి పిత్రార్జితం ఉండదు. లేదా అతి స్వల్పంగా ఉంటుంది. శ్రమపడి ఆర్జించి 40 సంవత్సరాల ప్రాంతంలో స్థిరపడతారు. వార్ధక్యంలో సుఖ జీవనం ఉంటుంది. స్త్రీ మూలక ధనప్రాప్తి ఉంటుంది. కలతలు కూడా ఉంటాయి.

జన్మప్రదేశాన్ని విడిచి దూరప్రదేశంలో స్థిరపడతారు. వీరిని బంధువులు, ఇరుగుపొరుగు వారికంటే ఇతరులు, స్నేహితులు అభిమానిస్తారు. కుక్కలు, పశువులు మొదల గువానికి సంబంధించిన ప్రమాధాలుంటాయి. వీరి ప్రథమ సంతతికి 5 సం॥ల లోపు తీవ్ర అనారోగ్యం కలుగు ను. లేదా గండము దాటును. తరచూ ప్రయాణాలు చేస్తారు.

వీరి మనస్సు మిక్కిలి చురుకుగా పనిచేస్తుంది. ఏ అం శంలో బుద్ధి పెట్టినా... ఒక విశిష్టత గోచరిస్తుంది. కాని చాలాభాగం శక్తి సుఖజీవనం కొరకు ఖర్చువుతుంది. వీరు మనస్సుకు నచ్చిన పనులు మాత్రమే చేస్తారు. ప్రారంభించిన పనులు వెంటనే పూర్తియైనచో ఇబ్బందిలేదుగాని, వాయిదా పడినచో అవి పూర్తవడం కష్టం. కాల నియయం పాటించుట వీరికి కష్టమవుతుంది. ఇతరులు ఒకరోజులో చేసే పనిని వీరు ఒక గంటలో చేయగల నేర్పు కలిగివుంటారు. పని ప్రారంభమైనచో ఆగకుండా కొనసాగిస్తారు. ఏ పనినైనా చేసేటపుడు, చేయకుండడానికి గల కారణాలను వశిదీకరిస్తారు.

ఆహారం, గృహం, వస్తువులు మొదలగువానిని సక్ర మంగా సమకూర్చుకోవడం వీరి సమయంలో ఎక్కువ భాగం వినియుక్తమగును. చురుకుదనం ఉన్నప్పటికీ వస్తువులను సర్దుబాటు చేసుకోవడం తెలియదు. అన్నీ యథావిధిగా, లోపం లేకుండా చేయాలనిపిస్తుంది. అనావశ్యక విషయాలపట్ల కూడా అధిక శ్రమ పడతారు. గణితం, పలుభాషలు, పలు విషయములందు ఆసక్తి కలిగివుంటారు. బుద్ధి సూక్ష్మంగా పనిచేయును. ధర్మం, చట్టం పట్ల గౌరవం, భయం ఎక్కువ. తమ కష్టాలను ఆత్మీయులకు వ్యక్తీకరించుట వలన వీరికి సంతృప్తి కలుగును. దీనుల పట్ల స్నేహభావం కలిగి ప్రవర్తిస్తారు. ఏ విషయంలోనైనా ప్రవేశించనంతవరకు అధైర్యముం టుంది కానీ, ప్రవేశించిన తరువాత మిక్కిలి ధైర్యం ప్రదర్శిస్తారు.

మీ సందేహాలని క్లుప్తంగా
(మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ....
పుట్టిన తేదీ : ....
పుట్టిన సమయం : ....
పుట్టిన ఊరు (మండలం) : ....
ప్రశ్న : ....

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

20-11-2016 నుండి 26-11-2016 రాశిఫలం



మేషం: Aries (అశ్విని, భరణి, కృత్తిక - 1) వారంప్రథమార్ధంలో మత, సేవా కార్యక్రమా లకు, వైద్యసలహాలు, చికిత్సకు ఖర్చు ఉంటుంది. పరిశోధనలు, అధ్యయనాలకు అనుకూలం. వృత్తి వ్యాపారాలలో లాభం. నూతన ఉద్యోగావకాశాలు, రుణ యత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువుల కొనుగోలు, రావలసిన మొత్తాల అందుబాటు. ఒక ఆహ్వానం, శుభ వర్తమానం . ఇంటర్వ్యూలో విఫలం, కోర్టు వివాదాలలో అపజయం. ప్రయాణాలవల్ల అలసట, వారాంతంలో వృత్తిఉద్యోగాల్లో శుభ పరిణామాలు.



వృషభం: Taurus (కృత్తిక - 2,3,4, రోహిణి, మృగశిర - 1,2): వారం ప్రథమార్ధంలో సాంఘిక కార్యక్రమాలలో ఆసక్తి. యూనియన్లు, సంఘాలు, ప్రభుత్వపు పనులలో సానుకూలత. ఉన్నత విద్యావకాశాలు, వైజ్ఞానిక కార్యక్రమాలలో సత్ఫలితాలు. కాంట్రాక్టులు, భాగస్వామ్య ఒప్పందాలకు అనుకూలత. వ్యక్తిగత అభివృద్ధి, వివాహయత్నాలు, కొత్త స్నేహాలు. స్పెక్యులేషన్లలో నష్టం, ఆస్తి వివాదాలు, రుణదాతలు, సంస్థల ఒత్తిడి.



మిథునం: Gemini (మృగశిర -3,4 ,3,4, ఆరుద్ర, పునర్వసు-1,2,3)వారారంభంలో రాజ కీయాలలో రాణింపు, ఉద్గో వృత్తి వ్యాపారాలలో ఊహించని శుభ పరిణామం. మత ధార్మిక సంస్థలలో కీలక బాధ్యతలు. యోగ ధ్యాన సాధనలతో ఆరోగ్యం మెరుగుదల. టీవి, సినియా కార్యక్రమాలతో ఆసక్తి. బంధుమిత్రుల సమాగమం. వివాహయత్నాలు, కాంట్రా క్టులు, ప్రకటనలకు అనుకూలం. వ్యాపార పెట్టు బడులకు రుణ సేకరణ.



కర్కాటకం: Cancer(పునర్వసు -4, వారారంభంలో దూరపు వ్యక్తులు, సంస్థలతో పరిచయాలు, దూర ప్రాంత సమావేశాలకు హాజరు. కళా సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, పందేలు వంటి పోటీలలో ఆసక్తి. పిల్లల ప్రతిభా పాటవాలకు గుర్తింపు. అభిమానులు, అనుచరుల పెరుగు దల. విశ్రాంతి లేకపోవడంతో అలసట. సహోద్యోగులు, సహకార్మికులతో విభేదాలు. సోదరీసోదరులలో, బంధువు లలో ఒకరికి అనారోగ్యం. ఇంటర్వ్యూలలో నిరాశ.



సింహం: Leo (ముఖ, పుబ్బ, ఉత్తర -1):వారారంభంలో ఏజెన్సీ కమీషన్ వ్యాపారాలు, షేర్లు డిపాజిట్లలో లాభాలు. రావలసిన రుణాల వసూలు. స్వయం ఉపాధి లేక ఉద్యోగావకాశం. స్థిర చరాస్తి వ్యవహారాలలో లాభం. వారసత్వంగా ఆస్తుల సంక్రమణ. ప్రేమలో విజయం, కళలు క్రీడల్లో రాణింపు. పిల్లలు ప్రియతములలో శుభ పరిణామాలు. వారం మధ్యలో వినోద విహారాలకు అధిక వ్యయం. స్పెక్యులేషన్లలో నష్టం. ఆర్ధిక సంస్థల నుండి రుణాల ఒత్తిడి, క్లబ్బులు పార్టీలలో దుబారా ఖర్చు.



కన్య: Virgo (ఉత్తర - 2,3,4, హస్త, చిత్త -1,2)::వారారంభంలో ప్రియతములతో వినోద, విహార యాత్రా కాలక్షేపాలు. దూరపు వ్యక్తులతో పరిచయాలు. శుభ వర్తమానం, పరీక్షలో ఉత్తీర్ణత, ఉన్నత విద్యాభ్యాసం. కోర్టు వ్యవహారాల్లో అనుకూలత, ఆలయాల సందర్శన. నిర్మాణ పనులు, కళా సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తి. ఇతర క్రీడల్లో రాణింపు. వారం మధ్యలో స్థాన చలనం. వృత్తి విరోధులతో ఇబ్బంది. వ్యక్తిగత విషయాలకు, వృత్తి బాధ్యతలకు ఘర్షణ.



తుల: Libra (చిత్త -3,4, స్వాతి, విశాఖ -1,2,3)వారారంభంలో కృషి రంగంలో ప్రోత్సాహం, స్వయం ఉపాధి పథకాలకు నిదుల మంజూరు. రావలసిన మొత్తాల అందుబాటు. కంపెనీ వాటాల కొనుగోలు. స్థిర చరాస్తి వ్యవహారంలో లాభం, వైద్య ఆరోగ్య అవసరాలకు ఖర్చు. ఇంటి పనుల పట్ల ఆసక్తి, ఇంట్లోజరిగే శుభకార్యం కోసం ఏర్పాట్లు. ప్రయాణాల వల్ల అలసట, అనారోగ్యం.



వృశ్చికం: Scorpio (విశాఖ -4 అనూరాధ, జ్యేష్ఠ) అనూరాధ, జ్యేష్ఠ)వారారంభంలో కొత్త పరిచ యాలు, ప్రేమ వివాహాలు కుటుంబానికి సంబంధించి శుభ పరిణామాలు, వారితో వినోదాలు కాలక్షేపాలు. కళా సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తి, క్రీడల్లో రాణింపు. బంధుమిత్రుల సమాగమం, సంతానాభి వృద్ధి. వ్యాపార ఒప్పందాలకు అనుకూలత, నూతన ఉద్యోగావకాశాలు. అనవసర వ్యయం, పిల్లలతో ఇబ్బంది, రుణదాతల ఒత్తిడి.



ధనుస్సు: Sagittarius (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ -1):వారారంభంలో ఇంటి పనులపట్ల ఆసక్తి. స్వయం ఉపాధికి ప్రోత్సాహం. అదనపు ఆదాయ మార్గాలు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్, బోనస్ లభించే అవకాశం, వైద్య ఆరోగ్య అవసరాలకు ఖర్చు. ఇంట్లో పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు. తల్లి ఆరోగ్యం మెరుగుపడుట, టీవి, సినిమా కార్యక్రమాల పట్లఆసక్తి. వారంమధ్యలో విధుల నిర్వాహణలో అజాగ్రత్త. వ్యక్తిగత విషయాలకు, వృత్తి బాధ్యతలకు ఘర్షణ .



మకరం: Capricorn (ఉత్తరాషాఢ -2,3,4, శ్రవణం, ధనిష్ఠ -1,2) వారారంభంలో ఇరుగు పొరుగు, బంధువులు, పిల్లలు, ప్రియతములతో సంభాషణ. వినోద కాలక్షేపం. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు. క్రీ డలు సాంస్కృతి కార్యక్రమాలలో ఆసక్తి. పరీక్ష ఇతర పోటీలలో విజయం. సభలు సమావేశాల పట్ల ఆసక్తి. అభిమానులు అనుచరుల పెరుగుదల. చర్చలు, ఒప్పందాలు ఫలప్రదం. వారం మధ్యలో కోర్టు వ్యవహారాల వల్ల ఇబ్బంది.



కుంభం: Aquarius (ధనిష్ఠ-3,4, శతభిష, పూర్వాభాద్ర- 1,2,3) వారారంభంలో గృహావసర వస్తువులు , ఇంటి పనుల కోసం ఖర్చు, ఇళ్ళ విక్రయాలలో లాభం,గృహనిర్మాణానికి నిధుల లభ్యత. పరోపకారం ఇంట్లో ఒకరికి ఆశ్రయం, ఒకరికి అనారోగ్యం. నూతన ఉద్యోగావకాశం. హోదా గౌరవం పెరుగుదల, తండ్రికి శుభం. పరిశోధనలు అధ్యయనాలకు ఖర్చు. వారం మధ్యలో షేర్లు , పెట్టుబడులలో నష్టం, రుణదాతలు , సంస్థలఒత్తిడి , ఆస్తి వివాదాలు, పిల్లల వల్ల అనవ సర ఖర్చు.



